


GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 129 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 ఆదివారం 27 జూలై 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్



1959 - 2024
దివంగత షఫీఉల్లా ఖాన్
మాజీ మేనేజింగ్ ఎడిటర్

## సిద్ధాంత రాజకీయలు లేవు..

# స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తొన్నాయ్



- తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలకభూమిక
- సిద్ధాంత రాజకీయాలకు కట్టుబడ్డ నేత జైపాల్
- జైపాల్ రెడ్డి డెమక్రసీ అవార్డు ప్రదాన కార్యక్రమంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,జూలై26(సమయజ్యోతి):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దివంగత నేత జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సహకారం లేకుంటే ప్రత్యేక రాష్ట్రం వచ్చేది కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆయన సమయస్ఫూర్తి ఎంతో పనికొచ్చిం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ–, ఇక్‌ఫై నిర్వహించిన ఎస్. జైపాల్ రెడ్డి స్మారక అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రముఖ ఆర్థిక నిపుణులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమొక్రసీ తొలి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో కేవలం సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో ఆయన 40 ఏళ్ల పాటు– అజాతశత్రువుగా ఉన్నారని కొనియాడారు. సమాచార హక్కు చట్టం రావడంలో జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. సంస్కరణల అమలుకు జైపాల్ రెడ్డి ఎంతో తాపత్రయపడేవారన్నారు.

2లో



2 లో

## పాక్ సైనికులపై

# ఫిరంగుల వర్షం..

### కార్గిల్ యుద్ధంలో భారత్ విజయం

కార్గిల్ 26వ విజయ్ దివస్ నేడు. 1999 యుద్ధంలో పాకిస్థాన్‌పై భారత్ సాధించిన విజయానికి గుర్తుగా కార్గిల్ విజయ్ దివస్‌ను ప్రతి సంవత్సరం జూలై 26న జరుపుకుంటారు. ఈ సందర్భంగా యుద్ధ వీరుల త్యాగాలను దేశ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. అమరవీరుల త్యాగాలు మరువలేనివని పేర్కొంటున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధం గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. జమ్ముకశ్మీర్ లోని కార్గిల్ కొండలను ఆక్రమించుకోవాలన్ని పాకిస్థాన్ పన్నిన కుట్రలను భారతదేశం విజయవంతంగా తిప్పికొట్టింది. దాదాపు 12 మంది పాకిస్థాన్ సైనికులు కార్గిల్ అజామ్ పోస్టును స్వాధీనం చేసుకున్నారు. ఈ పాకిస్థాన్ సైనికులను భారత్‌కు చెందిన ఒకర గొర్రెల కాపరి గుర్తించి భారత ఆర్మీ సిబ్బందికి సమాచారం ఇచ్చాడు. దాంతో పాకిస్థాన్ సైన్యం చొరబాటు గురించి సమాచారం వచ్చింది.

## బిసి రిజర్వేషన్లపై ఎక్కడైనా

# చర్చకు సిద్ధమే

- కాంగ్రెస్ పార్టీ నేతలు గోబెల్స్ ప్రచారం
- మంత్రివర్గలో బిసిలకు పెద్దపీట వేయాలి
- బిజెపి మెదక్ ఎంపి రఘునంద్ రావు డిమాండ్



2లో.

**హైదరాబాద్,జూలై26(సమయజ్యోతి):** బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు ఆయన బహిరంగ సవాల్ విసిరారు. గత మూడు రోజులుగా ఎక్కడ చూసినా బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని రఘునందన్ రావు ధ్వజమెత్తారు.నాలుగున్నర దశాబ్దాలలో బీజేపీ బీసీలకు ఏం చేసిందో నేను చెబుతా. మరి బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో పీసీసీ చీఫ్, విప్ ఆది శ్రీనివాస్ చెబుతారా అని రఘునందన్ రావు సవాల్ విసిరారు. తాను గణాంకాలతో చర్చకు వస్తానని, ఎక్కడ రమ్మంటే అక్కడ వస్తానని స్పష్టం చేశారు.

## బీహార్ ప్రభుత్వం కీలక నిర్ణయం

### జర్నలిస్టుల పెన్షన్ 15వేలకు పెంపు

**పాట్నా,జూలై26(సమయజ్యోతి):** అర్హులైన పాత్రికేయులకు ప్రస్తుతం ఇస్తున్న రూ.6,000 నెలసరి పెన్షన్‌ను రూ.15,000కు పెంచుతున్నట్టు సిఎం నితీశ్ కుమార్ ప్రకటించారు. ఈ స్కీమ్ కింద పెన్షన్ అందుకుంటున్న పాత్రికేయుడు ఎవరైనా మరణిస్తే ఆయన భార్యకు ప్రస్తుతం ఇస్తున్న రూ.3,000 నెలవారీ పెన్షన్‌ను రూ.10,000కు పెంచినట్టు– తెలిపారు. ఈ మేరకు సంబంధిత శాఖకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ప్రజాస్వామానికి నాలుగో మూలస్తంభం పాత్రికేయులను, సామాజిక అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని నితీష్ ఈ సందర్భంగా అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరుగనున్న నేపథ్యంలో నితీష్ తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, వితంతు మహిళలకు ఇస్తున్న నెలవారీ పెన్షన్లను రూ.400 నుంచి రూ.1,100కు పెంచినట్టు కూడా నితీష్ శనివారంనాడు ప్రకటించారు.

2లో

## వారు గడ్డి తింటున్నారా..

# అన్నం తింటున్నారా



- రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు
- మా ప్రభుత్వం రాగానే వారి లెక్కలు తేలుస్తాం
- బిఆర్ఎస్వీ సభలో కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,జూలై26(సమయజ్యోతి):** తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఎవరు సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టుబానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు.

02

## కాలానుగుణంగా జాగృతి పంథా

# మార్చుకుంటోంది

- గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉంది
- కాలానుగుణంగా జాగృతి పంథా మార్చుకుంటోంది
- సామాజిక బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం
- లీడర్‌గా ఎదగాలనుకున్న వారికి జాగృతి అండ
- లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత

2 లో



**హైదరాబాద్,జూలై26(సమయజ్యోతి):** కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన 'లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలనుకుంటున్నట్లు చెప్పారు.తెలంగాణ జాగృతి నుంచి గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మన సంప్రదాయాలు, కట్టుబాట్లపై అవగాహన కల్పించుకోవడమే లీడర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొంపల్లి శ్రీ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న లీడర్ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. జాగృతి కార్యకర్తలకు మానవీయ, సామాజిక బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

## ముంబై-పుణే హైవేపై ట్రక్కు బీభత్సం..

## 20 కార్లు నుజ్జునుజ్జు!

రాయ్‌గఢ్ జిల్లాలోని ఖోపోలి సమీపంలో ఘటన

అదపుతప్పిన కంటైనర్ ట్రక్కు- బ్రేకులు ఫెయిలవడంతో నియంత్రణ కోల్పోయిన వైనం

ముంబై-పూణె ఎక్స్‌ప్రెస్‌వేపై శుక్రవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కనీసం 19 మందికి గాయాలయ్యాయి. రాయ్‌గఢ్ జిల్లాలోని ఖోపోలి సమీపంలో ఒక కంటైనర్ ట్రక్కు అదుపుతప్పి దాదాపు 20 కార్లను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. గాయపడిన వారందరినీ వెంటనే నవీ ముంబైలోని వివిధ ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. అయితే, అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు.



02

## బనకచర్ల పేరుతో

# చంద్రబాబు కుట్రలు

- కృష్ణా నీటిని రాయలసీమకు తరలించే ఎత్తులు
- నికరజలాలే లేనప్పుడే మిగులు జలాలు ఎక్కడివి
- చంద్రబాబుకు రేవంత్ రెడ్డి పరోక్ష సహకారం
- బిఆర్ఎస్ విద్యార్థి విభాగం సమావేశంలో హరీష్ రావు

**హైదరాబాద్,జూలై24(సమయజ్యోతి):** సీఎం రేవంత్‌రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ గుర్తుకు వస్తున్నారని, అందుకే ఆయన పేరును పదే పదే ప్రస్తావిస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ మల్లాపూర్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు–చేసిన సదస్సులో గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు వల్ల కలిగే నష్టంపై ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై బీఆర్ఎస్వీ నేతలకు హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి ఏనాడూ జై తెలంగాణ అనలేదు. ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు, నిధులు దిల్లీకి వెళ్తున్నాయి. కాంగ్రెస్, భాజపా, చంద్రబాబు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని.. కృష్ణా, గోదావరి జలాల్లో వాటాను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గురు శిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. గోదావరి జలాలను ఏపీకి తరలించే కుట్ర చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి నిలదీసే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ నేతృత్వంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని, అసవరమైతే భారత రాష్ట్రసమితి తరఫున సుప్రీంకోర్టుకు వెళ్తాం అని హరీశ్‌రావు తెలిపారు.



# కృష్ణా,గోదావరి జలాలపై మరోమారు ఉద్యమిస్తాం

**బనకచర్ల పేరుతో చంద్రబాబు కుట్రలు**

**కృష్ణా నీటిని రాయలసీమకు తరలించే ఎత్తులు**

**నికరజలాలే లేనప్పడే మిగులు జలాలు ఎక్కడివి**

**చంద్రబాబుకు రేవంత్ రెడ్డి పరోక్ష సహకారం**

**బిఆర్ఎస్ విద్యార్థి విభాగం సమావేశంలో హరీష్ రావు**

హైదరాబాద్,జూలై24(సమయజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ గుర్తుకు వస్తున్నారని, అందుకే ఆయన పేరును పదే పదే ప్రస్తావిస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ మల్లాపూర్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు–చేసిన సదస్సులో గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు వల్ల కలిగే నష్టంపై ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై బీఆర్ఎస్వీ నేతలకు హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి ఏనాడూ జై తెలంగాణ అనలేదు. ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు, నిధులు ఢిల్లీకి వెళ్తున్నాయి. కాంగ్రెస్, భాజపా, చంద్రబాబు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని.. కృష్ణా, గోదావరి జలాల్లో వాటాను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గురు శిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. గోదావరి జలాలను ఏపీకి తరలించే కుట్ర చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి నిలదీసే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ నేతృత్వంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని, అసవరమైతే భారత రాష్ట్రసమితి తరఫున సుప్రీంకోర్టుకు వెళ్తాం అని హరీశ్‌రావు తెలిపారు. గోదావరిలో తెలంగాణకు 967 టీ–ఎంసీలు, ఏపీకి 513 టీ–ఎంసీలు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ చర్చ సందర్భంగా ఇవి కూడా చర్చకు వచ్చాయని అన్నారు. కానీ తెలంగాణకు రావాల్సిన 967 టీ–ఎంసీలను కూడా ఏపీ వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ రాసిన లేఖలను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరద జలాలు అంటున్నాడని.. లెక్క తేలకుండా వాటిని ఎలా తీసుకెళ్తావని చంద్రబాబుపై హరీశ్‌రావు మండిపడ్డారు. నీళ్లు నిండుగా ఉంటే గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులను ఎందుకు వ్యతిరేకించావని చంద్రబాబును హరీశ్‌రావు నిలదీశారు. చంద్రబాబు ఉమ్మడి ఏపీలోనే కేటాయించిన నీళ్లనే అడ్డుకుంటు న్నాడని మండిపడ్డారు. కచ్చితంగా బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కేసీఆర్ 2020లోనే కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు లేఖ రాశారని.. సముద్రంలో కలుస్తున్న 3000 టీఎంసీల గోదావరి జలాల్లో తెలంగాణకు 1950 టీ–ఎంసీలు కేటాయించాలని కోరారని హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్ నీటి అవసరాలు, పరిశ్రమల కోసం వాటిని వినియోగించుంటామని లేఖలో పేర్కొన్నారని చెప్పారు. ఇప్పుడు చంద్రబాబు 400 టీ–ఎంసీలు వినియోగించుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ లెక్క తేలకుండా బనకచర్ల ప్రాజెక్టు ఎట్లా కడుతావని రేవంత్ రెడ్డి అడుగాలి కదా అని ఆయన ప్రశ్నించారు. గోదావరి నీళ్ల లెక్క తేలకుండా, వాటా తేలకుండా రాత్రికి రాత్రి ప్రాజెక్టు కడితే తెలంగాణ ఊరుకోదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. దీనికి రేవంత్ రెడ్డి ఒప్పుకున్నా తెలంగాణ సమాజం ఒప్పుకోదని అన్నారు. నీళ్ల కోసం మరోసారి తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తుందని.. మరోసారి యూనివర్సిటీలు ఉద్యమ వేదికలు అవుతాయని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్టు కోసం రేవంత్ రెడ్డి సంతకాలు పెడితే కేసీఆర్ ఊరుకోడు.. రైతులు ఊరుకోరని అన్నారు. సుప్రీం కోర్టుకైనా వెళ్తాం.. రోడ్లను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ వాటాలో చుక్క నీటిని వదలుకోమని స్పష్టం చేశారు.ఏపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు రూపకల్పన చేసిందని హరీశ్‌రావు అన్నారు. పోలవరం ప్రాజెక్టును కట్టి కృష్ణా పరివాహక ప్రాంతానికి నీటిని తీసుకెళ్తామని చెప్పారని తెలిపారు. 1980లో బచావత్ ట్రిబ్యునల్ 80 టీఎంసీలను కృష్ణా నదికి తరలిస్తే, నాగార్జున సాగర్ మీద ఉన్న 45 టీఎంసీలు తెలం గాణకు ఇవ్వాలని చెప్పారని అన్నారు. ఆ 45 టీ–ఎంసీలు మాకు ఇవ్వడానికి చంద్రబాబు ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. నదీ పరివాహక ప్రాంతంలో నాగరికత ఉంటు–ందని అన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటా మనం దక్కించుకోవాలని పిలుపునిచ్చారు. గోదావరి బనకచర్ల ద్వారా తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుందని హరీశ్‌రావు అన్నారు. దీనిపై గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ–ల్లో అవగాహన కల్పిం చారని తెలిపారు. పోతిరెడ్డి పాడు వెనుక కాంగ్రెస్ రెగ్యులటరే బనకచర్ల అని ఆయన స్పష్టం చేశారు. బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమకు తరలిస్తారని తెలిపారు. పోలవరం నుంచి 2 టీఎంసీల నీటిని తరలించేందుకే బనకచర్ల ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని అన్నారు. గోదావరి నది ఏడు రాష్ట్రాల్లో ప్రవహిస్తుందని తెలిపారు. నదీపరివాహక ప్రాంతాల ఆధారంగా ట్రిబ్యునల్ నీళ్ల పంపిణీ చేస్తారని అన్నారు. ముగ్గురు సభ్యులతో ట్రిబ్యునల్ ఏర్పాటు–చేస్తారని వివరించారు. ఏ రాష్ట్రానికి ఎన్ని నీళ్లు అవసరమో ట్రిబ్యునల్ కేటాయిస్తుందని తెలిపారు. ట్రిబ్యునల్ ఒక్కసారిగా నీటి కేటాయింపులు చేస్తే సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకోలేదని పేర్కొన్నారు. వరద జలాలతోనే బనకచర్ల కడుతామని చంద్రబాబు అంటు–న్నారని అన్నారు. కానీ ఇంకా నికర జలాల లెక్కే తేలలేదు, వరద జలాలు ఎక్కడివని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు తీసుకొచ్చామని గుర్తుచేశారు. 240 టీఎంసీల నీళ్లు వాడుకునేలా 18రకాల అనుమతులు తీసుకొచ్చామని చెప్పారు. 2018లో కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతులు నిలిపివేయాలని చంద్రబాబు లేఖ రాశారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రాజెక్టులను చంద్రబాబు అడ్డుకున్నారని మండిపడ్డారు. అయినప్పటికీ ఖమ్మంలో భక్తరామదాసు ప్రాజెక్టు 10 నెలల్లో పూర్తి చేశామని చెప్పారు. పాలేరు నియోజకవర్గానికి కేసీఆర్ సాగునీరు ఇచ్చారని అన్నారు. కల్వకుర్తి ప్రాజెక్టుకు 25 టీ–ఎంసీలు సరిపోతలేదని 40 టీ–ఎంసీలకు పెంచుకున్నామని తెలిపారు. దాన్ని కూడా 2015లో చంద్రబాబు ప్రభుత్వం లేఖ రాసిందని పేర్కొన్నారు. పాలమూరు–రంగారెడ్డి డిండి ప్రాజెక్టులను కూడా ఆపాలని బాబు లేఖ రాసిండని అన్నారు. ఇప్పుడేమో ఏపీ, తెలంగాణ రెండు కండ్లు అంటు–న్నాడని మండిపడ్డారు. నేను ఎప్పుడూ తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోలేదని చంద్రబాబు చెబుతున్నాడని గుర్తుచేశారు. చంద్రబాబు ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ ఊరుకోలేదని తెలిపారు. కేసీఆర్ మంచినీటి కోసం అంటూ రూ.30వేల కోట్లతో పాలమూరు ప్రాజెక్టును 80 శాతం పూర్తి చేశారని తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఒక పథకం ప్రకారం కుట్ర చేస్తున్నదని ధ్వజమెత్తారు. అందుకే బనకచర్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

మొదటి పేజీ తరువాయి

# బిసి రిజర్వేషన్లపై ఎక్కడైనా చర్చకు సిద్ధమే

కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్గం మళ్ళీ ఏర్పాటు చేయాలని, బిసిలకు పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు ఉంటే ముగ్గురికి మంత్రి పదవులు ఇవ్వడం కరెక్టేనా అది సీనన్నా అని ప్రశ్నించారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ 250 మందిని ముఖ్యమంత్రులను చేస్తే అందులో 43 మంది మాత్రమే ఓబీసీలు ఉన్నారని తెలిపారు. అదే బీజేపీ 68 మంది ముఖ్యమంత్రులను చేస్తే అందులో 21 మంది ఓబీసీలు ఉన్నారని పేర్కొన్నారు. అంటే, బీజేపీ 31 శాతం ఓబీసీలను సీఎంలుగా చేసింది, కాంగ్రెస్ పార్టీ 17 శాతం మందిని మాత్రమే సీఎం చేసిందని వివరించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా లక్ష్మణ్ ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీకి బండి సంజయ్ ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నారని పేర్కొన్నారు.ఎన్‌డీఏ కూటమిలో 20 మంది ముఖ్యమంత్రులు ఉంటే ఐదుగురు ఓబీసీలు, ముగ్గురు ఎస్టీలు, ఇద్దరు మైనార్టీలు ముఖ్యమంత్రులుగా ఉన్నారని తెలిపారు. మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో కేవలం ఇద్దరు ఓబీసీలు మంత్రులుగా ఉంటే, మోదీ క్యాబినెట్‌లో 21 మంది ఓబీసీలు మంత్రులుగా ఉన్నారని గణాంకాలు చెప్పారు.దేశానికి రాష్ట్రపతిగా దళితులను, గిరిజనులను చేసిన ఘనత బీజేపీదని రఘునందన్ రావు అన్నారు. తెలంగాణకు రెండు కేంద్ర మంత్రి పదవులు ఇస్తే, అందులో ఒక బీసీకి మంత్రి పదవి ఇచ్చామని గుర్తుచేశారు. ఇకపోతే కేటీఆర్, ఎంపీ సీఎం రమేష్ ఎపిసోడ్ పై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. హెచ్‌సీయూ భూముల విషయంలో కేటీఆర్ బీజేపీ ఎంపీలపై బట్ట కాల్చి మీద వేశాడని మండిపడ్డారు. హెచ్‌సీయూ విషయంలో కేటీఆర్ మొదట కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తనపై ఆరోపణలు చేశారని రఘునందన్ రావు గుర్తుచేశారు.

మొదటి పేజీ తరువాయి

# సిద్ధాంత రాజకీయలు లేవు.. స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తొన్నాయ్

కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమేనన్నారు. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని జైపాల్ రెడ్డి చెప్తుండేవారని ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని మేం ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన రాజకీయాలు ముఖ్యమన్నారు. ప్రస్తుతం ఐడియోలాజికల్ పాలిటిక్స్ పోయి స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని.. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అభిప్రాయపడ్డారు. యూనివర్శిల నుంచే సిద్ధాంత పరమైన రాజకీయాలు తయారు అవుతాయని పేర్కొన్నారు. జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళ్తున్నాయి. ప్రజాస్వామిక విలువలు తగ్గి.. పొలిటికల్ మేనేజ్‌మెంట్ పెరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన చెందారు.. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు.

మొదటి పేజీ తరువాయి

# కాలానుగుణంగా జాగృతి పంథా మార్చుకుంటోంది

హైదరాబాద్,జూలై26(సమయజ్యోతి): కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన 'లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలనుకుంటున్నట్లు చెప్పారు.తెలంగాణ జాగృతి నుంచి గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మన సంప్రదాయాలు, కట్టుబాట్లపై అవగాహన కల్పించుకోవడమే లీడర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొంపల్లి శ్రీ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న లీడర్ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. జాగృతి కార్యకర్తలకు మానవీయ, సామాజిక బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అలాగే నాయకత్వ లక్షణాలు ఎలా ఉండాలో ఆమె వివరంగా తెలిపారు. ఎప్పుడూ కొత్తగా ఉంటేనే సంస్థలు బతుకుతాయి. తల్లి గర్భంలో నుంచి ఎవరూ నాయకత్వ లక్షణాలతో పుట్టరు. నేర్చుకుంటూ, మార్చుకుంటూ ముందు కెళ్లేవాడే నాయకుడవుతాడు తప్ప.. మూస పద్ధతిలో కొనసాగేవాడు నాయకుడు కాలేడని అన్నారు. సామాజిక స్పృహ కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ 11 స్థానంలో ఉందని ఓ సర్వేలో తేలింది. తోటివారి గోప్యతకు, మర్యాదకు భంగం వాటిల్లకుండా పదునైన విమర్శలు చేయడం నేర్చుకోండి. పక్కవాడిని తిడుతున్నారంటే కంటెంట్ లేనట్లు అర్థం. మహాత్మాగాంధీ ఎప్పుడూ ఎమ్మెల్యే గానో, ఎంపీగానో లేరు. కానీ, ఇప్పటికీ ఆయన్ని గుర్తు చేసుకుంటాం. సాంస్కృతిక నేపథ్యం లేకుండా ఏ జాతీ మనుగడ సాధించలేదు. సాంస్కృతిక నేపథ్యం లేని జాతి.. పునాది లేకుండా కట్టిన బిల్డింగ్ లాంటిది. తెలంగాణ జాతికి అద్భుతమైన నేపథ్యం ఉంది. దానిని పరిరక్షించేందుకే 'జాగృతి' పని చేస్తుంది. తెలంగాణ ఉద్యమ కాలంలో యాసను అవహేళన చేసిన ఓ వ్యక్తికి నంది అవార్డు ఇవ్వడాన్ని నిరసించిన ఒకే ఒక సంస్థ తెలంగాణ జాగృతి. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యక్తులైనా, ఎంత పెద్ద సమస్య అయినా ఎదురొడ్డి నిలిచిన సంస్థ ఇది. తెలంగాణ రాకముందు రాష్ట్రం కోసం పని చేశాం. వచ్చిన తర్వాత ప్రజల అభివృద్ధి కోసం పని చేశాం. రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే తెలంగాణ జాగృతి ఊరకోబోదని కవిత అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యవస్థతోనైనా, ఎంతటి పెట్టుబడి వ్యవస్థతోనైనా జాగృతి నిలబడి పోరాడిందని కవిత పేర్కొన్నారు. జాగృతి లాంటి సంస్థలు తరచూ పుట్టవు, పుట్టినవి చరిత్రలో నిలవడం చాలా అరుదని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక సంస్థ మాత్రమే కాక, ఒక ఉద్యమంగా ప్రజలలో పెంపొందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోందని చెప్పారు. అలాగే, నాయకత్వం అంటే హోదా కాదు.. ప్రజా స్పృహ అని పేర్కొన్నారు. ఇంట్లో ఉండే ఇల్లాలు మొదటి లీడర్.. అని మహిళలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఇంట్లో ప్రతి ఒక్కరి అవసరాలను ముందుగా గుర్తించి, తగినంత జాగ్రత్త తీసుకునే మహిళలే నిజమైన నాయకులు అని చెప్పుకొచ్చారు. అదే విధంగా, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని.. పరిష్కార మార్గాలు అన్వేషించే వాడే నిజమైన నాయకుడని ఆమె అభిప్రాయపడ్డారు. సామాజిక స్పృహే మంచి నాయకుడి ప్రథమ లక్షణమని



కవిత అన్నారు. మన ఇంట్లో ఉన్న చెత్తను పక్కింట్లో వేయకుండా చూసుకోవడమే సామాజిక స్పృహ అంటూ ఉదాహరణతో వివరించారు. జాగృతి కార్యకర్తలు ఈ స్పృహతో సేవా మార్గంలో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. బయట కొన్ని విమర్శలు, అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ, జాగృతి కార్యకర్తలు సంయమనం పాటించాలని సూచించారు. వల్గర్ భాషను వాడకుండా, విషయపరమైన పదునైన సమాధానాలు ఇవ్వగలిగినవారే నిజమైన నేతలు అవుతారని వివరించారు. మహాత్మా గాంధీ చెప్పిన అహింసా సిద్ధాంతాన్ని పాటించాలనీ, ధైర్యానికి ఉదాహరణగా సుభాష్ చంద్రబోస్ ని మనసులో ఉంచుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఏ ప్రయోజనాల కోసం కాదని, కేవలం సమాజానికి మంచి నాయకత్వం అందించాలనే దృష్టితోనే జరుపుతున్నామని ఆమె స్పష్టం చేశారు. ఎవరైనా నాయకత్వం పొందాలనుకుంటే.. జాగృతి వాళ్ల వెంట నిలుస్తుందని స్పష్టం చేశారు. బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల మహిళలు, యువత రాజకీయంగా ఎదగడానికి జాగృతి ఒక గొప్ప వేదికగా మారుతుందని ఆమె పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# వారు గడ్డి తింటున్నారా.. అన్నం తింటున్నారా

ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియ చేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీ–ఆర్‌లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీ–ఆర్ సూచించారు.అలాగే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల తీరుపై వర్కింగ్ కేటీఆర్ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులను ఉద్దేశించి అన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మిత్తితో సహా జవాబు చెబతామని హెచ్చరించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టయి పోలీస్ స్టేషన్‌లో ఉంటే ఆయనింటికి పోలీసులు వెళ్లారని కేటీఆర్ తెలిపారు. గెల్లు భార్య ఫోన్ ఇవ్వనని చెప్పినందుకు ఆమెపై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చెప్పే మొహబ్బత్ కా దుఖాన్ ఇదేనా అని నిలదీశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. రేవంత్ రెడ్డికి బానిసలా పనిచేస్తున్న అధికారులను హెచ్చరించారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని.. మిత్తితో సహా జవాబు చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. మూసీలో లక్షన్నర కోట్ల కుంభకోణం బయటపెడితే సీఎం రేవంత్ రెడ్డి లాగు తడిసిందని అన్నారు. మనం పోరాటం చేస్తేనే మూసీ కుట్రలు ఆగాయని చెప్పారు. లగచర్లలో రేవంత్ రెడ్డి అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవడానికి కుట్రలు పన్నారని విమర్శించారు. లగచర్ల ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అండగా నిలిచిందని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములపై పోరాటం చేసింది విద్యార్థులేనని అన్నారు. మీ పోరాటాలకు మన లీగల్ సెల్ అండగా నిలిచిందని తెలిపారు. పోరాడిన వారికే రాజకీయంగా అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. లీగల్ సెల్ ద్వారా జిల్లాల వారీగా విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# పాక్ సైనికులపై ఫిరంగుల వర్షం..

దాంతో 'ఆపరేషన్ విజయ్' చేపట్టేందుకు భారత సైన్యం సన్నాహాలు ప్రారంభించింది. 1999 మే 3 న ప్రారంభమైన ఈ యుద్ధం దాదాపు మూడు నెలల పాటూ సాగింది. యుద్ధంలో భారత సైన్యం పాకిస్థాన్ తోక ముడిచి పారిపోయేలా చేసి కార్గిల్ కొండలను రక్షించారు. కార్గిల్ కొండలను కాపాడుకోవడంతో జూలై 26న యుద్ధం ముగిసింది.పాక్ సైనికులు ఎత్తైన కొండలపై కూర్చున్న కారణంగా భారత సైనికులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. శత్రు సైనికులు చూడకుండా ఉండటానికి రాత్రి వేళలో కొండలపైకి ఎక్కారు. పాకిస్థాన్ సైన్యాన్ని కార్గిల్ విడిచి పారిపోయేలా చేయడంలో ఆర్మీతోపాటు వైమానిక దళం, నావికాదళం కూడా పెద్ద పాత్ర పోషించాయి. మిగ్–29, మిరాజ్–2000 విమానాల ద్వారా వైమానిక దళం పాకిస్థాన్ సైనికులపై బాంబు దాడులు చేసి పాక్‌కు చెందిన రెండు యుద్ధ విమానాలను కూల్చివేసింది. ఆకాశం నుంచి వైమానిక దళం దాడి, భూతలం నుంచి బోఫోర్స్ ఫిరంగుల నుంచి గుండ్లతో పాకిస్థాన్ సైనికులపై వర్షం కురిపించాయి. రెండు నెలలకు పైగా కొనసాగిన ఈ యుద్ధంలో 527 మంది భారతీయ సైనికులు అమరవీరులయ్యారు. పాకిస్థాన్‌కు చెందిన 3,000 మంది సైనికులు కూడా మరణించారు. దేశాన్ని కాపాడటంలో ప్రాణాలను ఫణంగా పెట్టిన కార్గిల్‌లో విజయాన్ని నమోదుచేసిన సందర్భానికి గుర్తుగా ఏటా కార్గిల్ విజయ్ దివాస్ జరుపుకుంటున్నాం. భారతదేశం యొక్క ఈ విజయాన్ని, సైనికుల శౌర్యాన్ని గుర్తుచేసుకుంటుంటాం.

మొదటి పేజీ తరువాయి

# ముంబై-పుణే హైవేపై ట్రక్కు బీభత్సం.. 20 కార్లు నుజ్జునుజ్జు!

ఈ ప్రమాదం ముంబై వైపు వెళ్లే మార్గంలో, కొత్త సొరంగం దాటిన తర్వాత ఫుడ్ మాల్ హొటల్ ప్రాంతానికి సమీపంలో జరిగింది. సాయంత్రం రద్దీ సమయంలో జరిగిన ఈ ఘటనతో హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం, లోనావాలా ఘాట్ నుంచి కిందకు వస్తున్న ఒక భారీ కంటైనర్ ట్రక్కు బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో దాని నియంత్రణ కోల్పోయింది. వేగంగా దూసుకొచ్చిన ట్రక్కు ముందు వెళుతున్న అనేక వాహనాలను వరుసగా ఢీకొట్టింది.ప్రమాద తీవ్రతకు సుమారు 20కి పైగా కార్లు, ఎస్‌యూవీలు ఒకదానికొకటి ఢీకొని నుజ్జునుజ్జు అయ్యాయి. దెబ్బతిన్న వాహనాల్లో బీఎమ్‌డబ్ల్యూ, మెర్సిడెస్ బెంజ్ వంటి కొన్ని ఖరీదైన లగ్జరీ కార్లు కూడా ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదం జరిగిన తీరును బట్టి వాహనాల ముందు భాగాలు, వెనుక భాగాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. కొన్ని వాహనాలు రోడ్డు పక్కకు దూసుకెళ్లగా, మరికొన్ని వాహనాలు ఒకదానిపై ఒకటి పడిపోయాయి.ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక పోలీసులు, హైవే పెట్రోలింగ్ బృందాలు, అత్యవసర సేవల సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించడంతో పాటు, దెబ్బతిన్న వాహనాలను రోడ్డుపై నుంచి తొలగించడానికి క్రేన్‌లను ఉపయోగించారు. ప్రమాదం కారణంగా నిలిచిపోయిన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి అధికారులు తీవ్రంగా శ్రమించారు.ట్రక్కు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతనికి నిర్వహించిన వైద్య పరీక్షల్లో మద్యం సేవించలేదని నిర్ధారణ అయ్యింది. ట్రక్కు బ్రేకులు ఎందుకు ఫెయిల్ అయ్యాయి, మరే ఇతర సాంకేతిక లోపాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంపై మరింత సమాచారం వెల్లడికావాల్సి ఉంది.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి**

**నిజామాబాద్ బ్యూరో**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శనివారం బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సందర్శించారు. అంతకుముందు కలెక్టర్ మాతాశిశు ఆరోగ్య కేంద్రం(ఎంసీహెచ్), క్రిటికల్ కేర్ యూనిట్ లతో కూడిన భవన సముదాయాన్ని పరిశీలించారు. అనంతరం జీజీహెచ్ లో ఆసుపత్రి పనితీరుపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష జరిపారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అడిగి తెలుసు కున్నారు. వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చాలని, అవసరమైన అన్ని వసతులు సమకూరుస్తామని సూచించారు. వివిధ వైద్య సేవల కోసం ప్రతిరోజు 1800 నుండి 2000 మంది వరకు అవుట్ పేషంట్ రోగులు జీజీహెచ్ కు వస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని విభాగాల పనితీరు మెరుగుపడేలా చూడాలన్నారు. అన్ని విభాగాలలో 180 మంది వైద్యులు, సరిపడా సిబ్బందితో పాటు అధునాతన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు జీజీహెచ్ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మేజర్, మైనర్ సర్జరీలతో పాటు షుగర్, బీపీ, డెంగ్యూ, మలేరియా, థైరాయిడ్ వంటి వ్యాధి నిర్ధారణ టెస్టులు ఉచితంగా చేస్తారని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో వీటికి వేల రూపాయల రుసుము వసూలు చేస్తారని అన్నారు. అన్ని విభాగాలలో ప్రైవేట్ తో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నిపుణులైన వైద్యులు, వారికి అనుబంధంగా మెడికోలు ఉన్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా జీజీహెచ్ లో కీలు మార్పిడి శాస్త్ర చికిత్సలు నిర్వహిస్తుండడం జరుగుతోందని, డెంటల్ విభాగం ఆధ్వర్యంలో ఎంతో ఖర్చుతో కూడుకుని ఉన్న సర్జరీలను కూడా స్థానికంగా చేస్తున్నారని అన్నారు. విద్యారంగం తరహాలోనే వైద్య రంగం పని తీరును మరింతగా మెరుగుపర్చాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ మేరకు ఆసుపత్రికి అవసరమైన ఆధునాతన వైద్య పరికరాలు, ఇతర మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేయిస్తామని అన్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను, టాయిలెట్లను చక్కదిద్దాలని, లీకేజీలను



అరికట్టాలని, ఫ్లోరింగ్, ఆసుపత్రి ముందుభాగంలో కిటికీల అద్దాలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, నెల రోజుల లోపు పనులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులకు గడువు విధించారు. పదిహేను సంవత్సరాల క్రితం నిర్మించిన ఆసుపత్రి కావడం వల్ల నిర్వహణ పరమైన లోపాలను కూడా చక్కదిద్దేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జీజీహెచ్ తో పాటు బోధన్, ఆర్మూర్ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొని ఉన్న చిన్న చిన్న ఇబ్బందులను అధిగమించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# రెసిడెన్షియల్ స్కూల్, అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేసిన కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

డిచ్పల్లి మండలం ధర్మారం (బి) గ్రామంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలతో పాటు, అంగన్వాడీ సెంటర్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ముందుగా బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తుండడాన్ని గమనించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి పక్షం రోజులకు ఒకసారి తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందేలా చూడాలని ఆదేశించారు. గురుకులంలో 640 మంది విద్యార్థినులు ఉండగా, వారికి నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ సూచించారు. మెనూను పరిశీలించి, తదనుగుణంగా ఆహార పదార్థాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. అనంతరం ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అంగన్వాడీలో చిన్నారుల హాజరు, వారికి అందిస్తున్న పౌష్టికాహారం, నేర్పిస్తున్న ఆటపాటల గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రతిరోజు కోడిగుడ్డు అందించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో మన ఊరు – మన బడి కింద పనులు పాక్షికంగా చేపట్టి, అర్ధాంతరంగా నిలిపి వేయడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే వాటిని పూర్తి చేసి తరగతి గదుల కోసం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని, విద్యార్థుల నమోదుతో పాటు క్రమం తప్పకుండా వారు బడికి వచ్చేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు.





# విపత్కర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు ఎన్డీఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉండాలి

## : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, జూలై 26.**

విపత్తులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అన్ని సమయాల్లో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం కడెం ప్రాజెక్టు వద్ద నిర్వహించిన మాక్‌డ్రిల్‌ను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ ప్రత్యేక అధికారి హరికిరణ్, ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం చేపట్టిన రక్షణ విన్యాసాలను పరిశీలించిన అనంతరం బోటులో ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాల వల్ల వరదలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భయపడాల్సిన అవసరం లేదని విపత్కర పరిస్థితుల్లో స్పందించేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉందని కలెక్టర్ వివరించారు. ప్రాజెక్టు గేట్లు, నీటి మట్టం, ఇన్‌ఫ్లో తదితర అంశాలపై అధికారులను అడిగి తాజా పరిస్థితిని తెలుసుకున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు అధిక వరద ప్రవాహానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ అమర్ ప్రతాప్ సింగ్, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్, తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా మహబూబ్ ఘాట్ రోడ్డు



**సమయజ్యోతి న్యూస్**

**జూలై 26 బజార్ హత్నూర్**

నిర్మల్ నుండి ఆదిలాబాద్ వెళ్లే ప్రధాన రహదారి మహబూబ్ ఘాట్ లో రోడ్డు కోతకు గురి అయినది రాత్రి సమయంలో వాహనదారులకు గుంత కనిపించ సైడ్ తీసుకునే సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉంది ప్రమాదాలు జరగక ముందే గుంత పూడ్చి ప్రయాణికులను కాపాడాలని వాహనదారులు అంటున్నారు రోడ్ల భవనాల శాఖ అధికారులు స్పందించి తక్షణమే మోరం వేసి వాహనదారులకు ఇబ్బందులను తొలగించగలరు అని ప్రయాణికులు కోరుతున్నారు

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి..సంరక్షించాలి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కోటర్మూర్, జంబి హనుమాన్ ఆలయ ఆవరణలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత బి ఆర్ స్ ప్రభుత్వం ఏటా 200 కోట్లు ఖర్చు చేసి రెండు లక్షల మొక్కలు కూడా నాటలేదని, ఫోటోల కోసమే మొక్కలు నాటారని ఆరోపించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ సాయిబాబా గౌడ్, జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ రేగుళ్ల సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్, కౌన్సిలర్లు కొంతం మురళి, శాల ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు దోండి రమణ, భోజన్న, నూతల నారాయణరెడ్డి పాల్గొన్నారు.



# నూతన రేషన్ కార్డులతో అర్హులకు మేలు

## : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూలై 26.**

నూతన రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన పేద ప్రజలందరికీ మేలు చేకూరిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.ముధోల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల జారీతో పేద ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం అందుతాయని అన్నారు. ముధోల్ నియోజక వర్గానికి సంబంధించి 11 వేల 352 నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 17609 మంది కుటుంబ సభ్యుల పేర్ల మార్పు, చేర్పులు జరిగాయని అన్నారు. ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికం కావడంతో రేషన్ కార్డులు లేని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇక నుంచి ఆ సమస్యలు తీరిపోతాయని చెప్పారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వం ఉచితంగా పోషక విలువలు కలిగి పోర్టిఫైడ్ సన్న బియ్యాన్ని అందిస్తుందన్నారు. గ్రామాల వారిగా అధికారులు ప్రజలందరికీ రేషన్ కార్డులు అందిస్తారని పేర్కొన్నారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజలు ఎప్పుడైనా నూతన రేషన్ కార్డులకు దరఖాస్తులు, కార్డుల్లో మార్పులు చేర్పులు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ డీలర్లు ప్రజలకు ప్రతీ నెలా క్రమం తప్పకుండా సమయానికి బియ్యాన్ని అందించాలని సూచించారు.ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీ చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రేషన్ బియ్యాన్ని అందిస్తున్నాయని తెలిపారు. ప్రజలు ఈ ఉచిత బియ్యాన్ని బయట అమ్ముకోకుండా, వినియోగించుకోవాలని కోరారు. చాలా ఏండ్ల తర్వాత నూతన రేషన్ కార్డులు ఇవ్వడం మంచి విషయం అని పేర్కొన్నారు.అనంతరం లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి రాజేందర్, తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీఓ శివకుమార్, లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కార్గిల్ విజయ దివస్ రోజున అమరవీరులకు ఘన నివాళ్ళు అర్పించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శనివారం కార్గిల్ విజయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని కార్గిల్ యుద్ధంలో దేశానికి ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 'కార్గిల్ విజయ్ దివస్'కు 26యేళ్లు నిండాయని,ఆపరేషన్ విజయ్ పేరిట కార్గిల్ నుంచి యుద్ధభేరి మోగించి కార్గిల్ కొండల నుంచి శత్రుమూకలను తరిమికొట్టిన సందర్భంగా ప్రతీయేటా జులై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించుకుంటున్నామని,ఈ రోజు తో కార్గిల్ విజయ్ దివస్‌కు సరిగ్గా 26ఏళ్లు నిండాయన్నారు.కార్గిల్ యుద్ధం భారత సైనికుల ధైర్యం,దేశభక్తికి అద్దం పడుతుందని వారి త్యాగాల వల్లనే మనం నేడు సుశాంతంగా జీవించగలుగుతున్నామని తెలుపుతూ యువత దేశసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి,మున్సిపల్ కమిషనర్ సీవియన్ రాజు,ఎక్స్ సర్వీస్ మెన్ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.



# దేశ సైనికుల సత్తాను చాటిన కార్గిల్ యుద్ధం.- ఎమ్మెల్యే పాయల్ శంకర్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

భారత దేశ సైనికుల సత్తా ఏంటో పాకిస్తాన్ పై కార్గిల్ యుద్ధం విజయం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.కార్గిల్ విజయ దివస్ సందర్భంగా శనివారం జిల్లా కేంద్రం ఆదిలాబాద్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గల కార్గిల్ పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద బిజెపి పార్టీ శ్రేణులు,మాజీ సైనికులతో కలిసి అమరవీరు లకు ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 25 ఏళ్ల క్రితం పాకిస్తాన్ సైనికులతో దేశ సైనికులు విరోచితంగా పోరాడి కార్గిల్ విజయాన్ని సాధించి పెట్టారని అన్నారు.ఈ యుద్ధంలో ఎంతోమంది దేశ సైనికులు అమరులయ్యారని,వారి త్యాగం ఎన్నటికీ వృధా పోదని పేర్కొన్నారు.కుటుంబాలను సైతం లెక్కచేయకుండా దేశ రక్షణకు సైనికులు చేస్తున్న కృషి గర్వకారణమని అన్నారు.ఎప్పుడు శాంతిని కోరుకునే భారతదేశం ప్రపంచమంతా శాంతియుతంగా ఉండాలని ఆకాంక్షిస్తుందన్నారు.మన రక్షణ కోసం అమరులైన వీర సైనికులకు నివాళులర్పించడం ప్రభుత్వం ద్వారానో లేదా పార్టీలు ద్వారానో కాకుండా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని అన్నారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు,జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం,ఆకుల ప్రవీణ్,లాలా మున్నా,వేద వ్యాస్,జోగు రవి,దినేష్ మటోలియ,గందె కృష్ణ,గందే విజయ్,రాజేష్,మాజీ సైనికులు,ఎన్.సి.సి క్యాడేట్లు పాల్గొన్నారు.



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# భాగ్యనగర సౌభాగ్యం నిలిపేదెలా? !

చిన్న వర్షం వచ్చినా హైదరాబాద్ రోడ్లు వరదలను తలపిస్తున్నాయి. మామూలు రోజుల్లో ట్రాఫిక్ చిర్రెత్తు కొచ్చేలా చేస్తోంది. ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బందిగా మారుతోంది. వర్షాం వస్తే నరకం కనిపిస్తోంది. హైదరాబాద్ విస్తరిస్తున్నా అందుకు తగ్గట్లుగా డ్రైనేజీని ఆధునీకరించడం లేదు. అలాగే వానవస్తే నీరు పోయేలా చేయడం లేదు. వేలకోట్ల ఆదాయం వస్తున్నా నగరం అభివృద్ధి విషయంలో పాలకులు శ్రద్ధ వహించడం లేదు. కెసిఆర్ హైదరాబాద్ గురించి కాకమ్మ కబుర్లు ఎన్నో చెప్పారు. హుస్సేన్ సాగర్‌ను కొబ్బరినీళ్లలా తయారు చేస్తానని ప్రగల్భాలు పలికారు. దాదాపు పదేళ్లు అధికారంలో ఉన్నా ఆ వైపు కన్నెత్తి చూడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తోంది. అయినా ఎలాంటి పురోగతి కానరావడం లేదు. ప్రలను బుజ్జగించే పనులు తప్ప కఠినంగా నగర సుందరీకరణ, ట్రాఫిక్ ఫ్రీ రోడ్లను అభివృద్ధి చేయడం లేదు. హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం కావాలి. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు,దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్చలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. వీటి గురించి ఏ పార్టీ వారు కూడా మాట్లాడడం లేదు. మత కట్టడాలను తొలగించడం పాపమనా లేక, పార్టీలకు భయపడో కానీ వాటి జోలికి వెళ్లడం లేదు. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణ, విస్తరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి. హైడ్రా కొంతమేర కూల్చివేతలు చేపట్టడం ఆహ్వానించదగ్గదే. అయితే నాలాల ఆక్రమణలను పెద్ద ఎత్తున తొలగించాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి నుంచి బయటపడేలా ప్రణాళికలు సిద్ధం చూసుకోవాలి. హైదరాబాద్ రూపు రేఖలు మారబోతున్నాయన్న విశ్వాసం ప్రజల్లో కలగాలి. ప్రజలను కూడా ఇందులో బాధ్యులను, భాగస్వాములను చేయాలి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెప్పడం కాకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి. నగరంలో పారిశుద్ధ్య, మురుగు నీటి, తాగునీటి సమస్యలు గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు ఎవరైనా అంగీకరించాల్సిందే. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన డానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయం చేసుకోవాలి. ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడం కలసి వస్తోంది. అలాగే అన్యక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్దతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చేస్తామని సిఎం రేవంత్ పదేపదే ప్రకటించారు. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించు కుంటాయి. ఇకపోతే జిహెచ్‌ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణ సాకారమయితే మరింత సౌకర్యంగా ఉంటుంది. పాత నగరానికి మెట్రో విస్తరణ, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ వంటివన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్ఓ, వీఆర్ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపినట్లయ్యింది. అధికారం అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు హైడ్రా చేస్తున్న కృషికి అందరూ తోడ్పాటు అందించాలి. జీహెచ్ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి వచ్చాయి. చెరువుల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, ప్రభుత్వ స్థలాల పరిరక్షించడం, అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో ప్రధాన భూమికను పోషించనుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు విపత్తుల నిర్వహణలోనూ అది కీలకం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయశాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరల్లో ఉన్న విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జాలు పాలవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ఇకముందు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం కోసం హైడ్రా చేపట్టిన పనులను స్వాగతించాలి. ఈ నేపథ్యంలో చెరువులు, కుంటల కబ్జాలపై వచ్చే ఫిర్యాదుల మీద హైడ్రా తక్షణమే స్పందిస్తుంది. హైదరాబాద్ నగరంలో శాటిలైట్ ఉపగ్రహ ఛాయాచిత్రాలతో ప్రభుత్వ రికార్డులను ఆధారంగా చేసుకొని హైడ్రా అధికారులు నీటిపారుదల, రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి సర్వే చేసి ఆక్రమిత భూముల వివరాలను వెలికితీసి, అక్రమ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేలా పోలీసులతో సమన్వయం చేయాలి. ప్రధాన రహదారుల పక్కన ఫుట్‌పాత్‌పై శాశ్వత ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టిసారించాలి. వరద నిర్వహణకు జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన బృందాల పనితీరును క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తం చేయాలి. నిర్దిష్టమైన బృహత్ లక్ష్యాలతో సాగితేనే హైదరాబాద్ మంచి నగరంగా రాణించగలదు.

# రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చిన మిస్సైల్ మ్యాన్ అబ్దుల్ కలాం

"కలలు కనండి వానిని నిజం చేసుకోండి "అని చెప్పిన గొప్ప సైంటిస్ట్ ఏ.పి.జె. అబ్దుల్ కలామ్
"మీరు చేసిన తప్పులే మీకు ఉత్తమ గురువులు "
"హృదయం లో నిజాయితీ ఉన్నప్పుడు ఆ అందం వ్యక్తిత్వం లో కనపడుతుంది "
"మీ అవకాశాల్ని తప్పటడుగులు అనుకోవద్దు భవిష్యత్తులో మీరేం చేయకూడదో తెలిపే పాఠాలు"ఇలాంటి వేలాది సూక్తులు చెప్పి దేశానికే గర్వ కారణంగా నిలిచిన ఆదర్శ రాష్ట్రపతి వీరు 1931 అక్టోబరు 15 న జన్మించారు భారత 11 వ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త. పూర్తిపేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్. తమిళనాడు లోని రామేశ్వరంలో పుట్టి పెరిగాడు. తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించాడు. చెన్నైలోని మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టాపొందాడు. భారత రాష్ట్రపతి పదవికి ముందు, రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో-%ూూాూ%)లో ఏరోస్పేస్ ఇంజనీర్ గా పనిచేశాడు. భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచాడు. కలామ్ ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి, ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషిచేశాడు. 1998లో భారతదేశ పోఖ్రాన్-%××% అణు పరీక్షలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక, రాజకీయ పాత్ర పోషించాడు. 2002 రాష్ట్రపతి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అతన్ని అభ్యర్థిగా ప్రతిపాదించగా, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపింది. ఆ ఎన్నికలలో వామపక్షాలు బలపరిచిన లక్ష్మీ సెహగల్ పై గెలిచాడు. కలామ్ తన పుస్తకం ఇండియా 2020 లో 2020 నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రణాళికలను సూచించాడు. భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో సహా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్నాడు.

తండ్రి జైనులబ్దీన్, తల్లి ఆషియమ్మ గృహిణి. పేద కుటుంబం కావటంతో కుటుంబ అవసరాల కోసం కలామ్ చిన్న వయసులోనే పని చేయడం ప్రారంభించాడు. పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత, తన తండ్రికి ఆర్థికంగా చేదోడువాదోడుగా ఉండటానికి వార్తా పత్రికలు పంపిణీ చేసేవాడు.పాఠశాలలో సగటు మార్కులు వచ్చినప్పటికీ నేర్చుకోవటానికి తపన పడేవాడు. ఎక్కువ సమయం కష్టపడేవాడు. రామనాథపురం స్క్వార్ట్ మెట్రిక్యులేషన్ స్కూల్ లో తన పాఠశాల విద్య పూర్తి చేశాక, కలామ్ తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో చేరి, 1954 లో భౌతికశాస్త్రంలో పట్టా పొందాడు. అప్పట్లో ఈ కళాశాల మద్రాస్ విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థగా ఉండేది. ఈ కోర్సుపై ఆసక్తి కోర్సు పూర్తి అయ్యేవరకు మక్కువ కలగలేదు. నాలుగు సంవత్సరాలు ఈ కోర్సు చదివినందుకు తరువాత చింతించాడు. 1955లో మద్రాసులో ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో చేరాడు. కలామ్ సీనియర్ తరగతి ప్రాజెక్ట్ పనిచేస్తుండగా, పురోగతి లేకపోవడంతో డీన్ అసంతృప్తి చెంది ప్రాజెక్ట్ తదుపరి మూడు రోజుల్లో పూర్తి చేయకపోతే తన ఉపకారవేతనం రద్దుచేస్తాను అని బెదిరించాడు. ఇచ్చిన గడువులో కష్టపడి పని పూర్తిచేసి డీన్ ను ఆకట్టుకున్నాడు. తరువాత డీన్ "కలామ్ నీకు తక్కువ గడువు ఇచ్చి, ఎక్కువ ఒత్తిడి కలిగించాను" అన్నాడు. ఎనిమిది స్థానాల కొరకు జరిగిన ప్రవేశ పరీక్షలో తొమ్మిదో స్థానం పొంది యుద్ధ పైలెట్ కావాలనే తన కలను సాకారం చేసుకునే అవకాశాన్ని తృటిలో కోల్పోయాడు.

శాస్త్రవేత్తగామద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఏరోనాటికల్ ఇంజనీరింగులో పట్టా పొందిన తరువాత 1960 లో, కలామ్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఓ) వారి ఏరోనాటికల్ డెవలప్ మెంట్ ఎస్టాబ్లిష్ మెంట్. యెల్లాల సర్గులు 2025 జనవరి 4 లో శాస్త్రవేత్తగా చేరాడు. కలామ్ భారత సైన్యం కోసం ఒక చిన్న హెలికాప్టర్ చెయ్యటం ద్వారా తన వృత్తిని ప్రారంభించాడు, కానీ డిఆర్‌డిఓలో ఉద్యోగం చేయడంతో అతను సంతృప్తి చెందలేదు.1969 లో, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థలో (ఇస్రో) చేరి, ఇస్రో మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం తయారీలో పనిచేసాడు. 1980 జూలైలో ఈ వాహనం రోహిణి ఉపగ్రహాన్ని భూమి దగ్గర కక్ష్యలో విజయవంతంగా చేర్చింది. %ూాూ-×××% పరీక్ష విజయం తరువాత తనను కలవాల్సిందిగా ఇందిరాగాంధీ సతీశ్ ధావన్ను పిలిచినప్పుడు, ఆయనతో పాటు వెళ్ళిన వారిలో అబ్దుల్ కలామ్ కూడా ఒకడు. అ౦౨౨ ౨





మొదట ఈ ఆహ్వానం వచ్చినప్పుడు కలామ్ భయపడ్డాడు. 'నాకు బూట్లు లేవు, కేవలం చెప్పులు మాత్రమే ఉన్నాయి. ఎలా రావాలి..?' అని సతీశ్ ధావన్ ను అడిగాడు.. ఆయన 'మీరు ఇప్పటికే విజయాన్ని ధరించి ఉన్నారు., కాబట్టి ఎటువంటి సందేహాలు పెట్టుకోకుండా వచ్చేయండి' అని అన్నాడు.ఇస్రోలో పనిచేయడం తన జీవితంలో అతిపెద్ద విజయాల్లో ఒకటిగా పేర్కొన్నాడు. 1970, 1990 మధ్య కాలంలో, కలామ్ పిఎస్ఎల్వి, ఎస్ఎల్వి-%×××% ప్రాజెక్టుల అభివృద్ధికి పనిచేశాడు. ఈ రెండు ప్రాజెక్టులు విజయవంతం అయ్యాయి. 1970 లలో %ూాూ% రాకెట్ ఉపయోగించి రోహిణి-1 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపడం ఇస్రో చరిత్రలో మైలురాయి.1992 జూలై నుండి 1999 డిసెంబరు వరకు ప్రధానమంత్రి శాస్త్రీయ సలహాదారుగా, డిఆర్‌డిఓ ముఖ్యకార్యదర్శిగా పనిచేసాడు. ఇదే సమయంలో జరిపిన పోఖ్రాన్ అణు పరీక్షలలో కలామ్ రాజకీయ, సాంకేతిక పాత్ర నిర్వహించాడు. ఈ అణు పరీక్షలు భారతదేశాన్ని అణ్వస్త్ర రాజ్యాల సరసన చేర్చాయి. 1998 లో హృద్రోగ వైద్య నిపుణుడైన డాక్టర్ సోమరాజుతో కలిసి సంయుక్తంగా ఒక స్టెంటును అభివృద్ధి చేశారు. దీనిని "కలామ్-రాజు స్టెంట్" అని అంటారు.2012లో, వీరిద్దరూ కలిసి, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందించడంలో సహాయకంగా ఉండేందుకు ప్రత్యేకంగా ఒక ట్యాబ్లెట్ కంప్యూటరును తయారు చేశారు. దీన్ని "కలామ్ %ఈ%-రాజు ట్యాబ్లెట్" అని అంటారు. ప్రధాని మన్మోహన్ సింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ లతో రాష్ట్రపతి కలామ్

2002 జూలై 18 న కలామ్ బీఅధిక్యతతో భారత రాష్ట్రపతిగా ఎన్నికై, జూలై 25న ప్రమాణ స్వీకారం చేశాడు.ఆ పదవికి తమ అభ్యర్థిగా నిలబెట్టింది అప్పటి అధికార పక్షమైన జాతీయ ప్రజాస్వామ్య కూటమి కాగా ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెసు పార్టీ తమ మద్దతు తెలిపింది. ఆ పోటీలో వామపక్షవాదులు బలపరచిన 87-ఏళ్ల లక్ష్మీ సెహగల్ అతని ఏకైక ప్రత్యర్థిగా నిలిచింది. ఆమె, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సుభాష్ చంద్రబోస్ నాయకత్వం క్రింద పోరాడిన ఇండియన్ నేషనల్ ఆర్మీ లో మహిళా విభాగానికి నేతృత్వం వహించిన వీర వనిత.అతడు ప్రజల రాష్ట్రపతిగా పేరుపొందాడు లాభదాయక పదవుల చట్టంపై తీసుకున్న నిర్ణయం తన పదవీ కాలంలో తీసుకున్న అత్యంత క్లిష్టమైన నిర్ణయంగా అతను భావించాడు.తన పదవీ కాలంలో, 21 క్షమాభిక్ష అభ్యర్థనల్లో, 20 అభ్యర్థనల్లో నిర్ణయం తీసుకోకపోవడం పట్ల అతను విమర్శలు ఎదుర్కొన్నాడు. 2003 సెప్టెంబరులో, చండీగఢ్‌లో జరిగిన ఒక ప్రశ్నోత్తర కార్యక్రమంలో కలాం, దేశ జనాభాను దృష్టిలో ఉంచుకుని ఉమ్మడి పౌర స్మృతి ఉండాలని అభిప్రాయపడ్డాడు. కలామ్ 2002 నుంచి 2007 వరకు భారత రాష్ట్రపతిగా తన సేవలను అందించాడు. కలామ్ ఎప్పుడూ ప్రజల వ్యక్తిగా మెలిగాడు, ప్రజలు కూడా కలామ్‌ను ఆదరించారు. భారతరత్న పొందిన రాష్ట్రపతులలో కలామ్ 3వ వాడు. 2007 జూన్ 20 తో తన పదవి కాలం పూర్తి అయింది. రెండవసారి రాష్ట్రపతి పదవి కోసం పోటీ చేయాలనుకున్నాడు కానీ చివరి క్షణంలో వద్దని నిర్ణయించుకున్నాడు. కలామ్ 40 విశ్వవిద్యాలయాల నుండి 7 గౌరవ డాక్టరేట్లను పొందాడు.ఇస్రో, డిఆర్డిఓలతో కలిసి పనిచేసినందుకు, ప్రభుత్వానికి శాస్త్రీయ సలహాదారుగా ఆయన చేసిన కృషికి భారత ప్రభుత్వం 1981 లో పద్మ భూషణ్, 1990 లో పద్మ విభూషణ్ సత్కరించింది. భారతదేశంలో రక్షణ సాంకేతిక పరిజ్ఞానం యొక్క శాస్త్రీయ పరిశోధన, ఆధునీకరణకు చేసిన కృషికి 1997 లో కలామ్ భారతదేశపు అత్యున్నత పౌర గౌరవం భారత్ రత్నాను అందుకున్నాడు.2013 లో "అంతరిక్ష-సంబంధిత పథకానికి నాయకత్వం వహించి విజయవంతంగా నిర్వహించినందుకు" అమెరికాకు చెందిన నేషనల్ స్పేస్ సొసైటీ నుండి వాన్ బ్రాన్ అవార్డును అందుకున్నాడు.వీరు 2015 జూలై 27 న మరణించారు కలామ్ మరణం తరువాత అనేక నివాళులు అందుకున్నాడు. అతని పుట్టినరోజైన అక్టోబరు 15 న తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం యువ పునరుజ్జీవనోద్యమ దినోత్సవంగా జరుపుతుంది. ఆ రాష్ట్ర ప్రభుత్వం "డాక్టర్ ఎ. పి. జె. అబ్దుల్ కలామ్ పురస్కారం"ను ఏర్పాటు చేసింది. ఇందులో 8 గ్రాముల బంగారు పతకం, ప్రశంసాపత్రం, ?5,00,000 నగదు బహూకరిస్తారు. శాస్త్రీయ వృద్ధిని, మానవీయ శాస్త్రాలను, విద్యార్థుల సంక్షేమాన్ని ప్రోత్సహించడంలో కృషి చేసిన రాష్ట్రప్రజలకు 2015 నుంచి ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ పురస్కారాన్ని ఇస్తోంది.కలామ్ పుట్టిన 84వ వార్షికోత్సవం సందర్భంగా, 2015 అక్టోబరు 15 న ప్రధాని నరేంద్ర మోదీ, న్యూఢిల్లీలోని డిఆర్‌డిఓ భవన్‌లో కలామ్ జ్ఞాపకార్థం తపాలా బిళ్ళలను విడుదల చేశాడు. నాసా వారి జెట్ ప్రొపల్షన్ లాబొరేటరీ పరిశోధకులు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్- %ూూ%) ఫిల్టర్లలో కనుగొన్న కొత్త బ్యాక్టీరియాకు కలామ్ గౌరవార్థం సోలిబాసిల్లస్ కలామీ అని పేరు పెట్టారు.2015 అక్టోబరు 15న భారతదేశ రక్షణశాఖ మంత్రి మనోహర్ పారికర్ హైదరాబాద్‌లోని డిఆర్‌డిఓ మిస్సైల్ కాంప్లెక్స్ పేరును, డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం మిసైల్ కాంప్లెక్స్‌గా మార్చాడు.ప్రతి ఒక్కరూ అబ్దుల్ కలాం ను స్ఫూర్తిగా తీసుకోవాలి నేటి యువత విద్యార్థులు బాగా చదువు కుని శాస్త్ర వేత్తలుగా ఎదగాలి శాస్త్ర సాంకేతిక రంగాలలో మన దేశాన్ని అగ్రగామిగా నిలపాలి కలాం వర్ధంతి ని ఘనంగా జరుపుకుని వారికి నివాళులు అర్పిద్దాం

కామిడి సతీష్ రెడ్డి జయశంకర్
భూపాల్ పల్లి జిల్లా
జూలై 27 న మాజీ రాష్ట్రపతి డా "అబ్దుల్ కలాం వర్ధంతి "సందర్భంగా
9848445134

# పర్యాటకులను ఆకర్షిస్తున్న కుంటాల జలపాతం



**సమయజ్యోతి న్యూస్ జూలై 26 బజార్ హత్నూర్**

నేరడిగొండ మండలం లోని కుంటాల గ్రామ సమీపంలో కడెం నదిలో సహజ సిద్ధంగా ఏర్పడిన కుంటాల జలపాతంను చూడడానికి రాష్ట్ర నలుమూల నుండి పర్యాటకులు వస్తున్నారు వర్షాలు కురుస్తున్న జలపాతం కు జల సవడి సంతరించుకుంది పర్యాటకులు సందర్శిస్తుంటారు జాతీయ రహదారి 44 హైదరాబాద్ నాగపూర్ హైవే హైదరాబాద్ నుంచి 266 కిలోమీటర్ల దూరం ఉంటుంది రాష్ట్రం లో పెద్దది కావడం వల్ల చాల మంది పర్యాటకులు సందర్శిస్తుంటారు ఇక్కడ సరియైన సౌకర్యాలు లేకపోవడం వల్ల పర్యాటకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పర్యాటక శాఖ అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని వసతులు కల్పించాలని పర్యాటకులు డిమాండ్ చేస్తున్నారు ఇక్కడ జల విద్యుత్ కేంద్రం ఏర్పాటు కలగానే మిగిలింది అని ఇక్కడి ప్రజలు వాపోతున్నారు ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి..

## 42 మంది ప్రతినిధుల దీక్ష

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి హనుమకొండ**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ బీసీ మహాసేన కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్, సభాధ్యక్షులు తెలంగాణ బీసీ మహాసేన కో కన్వీనర్ గొల్లపెల్లి వీరస్వామి డిమాండ్ చేశారు. హనుమకొండ లో శనివారం వారి ఆధ్వర్యంలో 42 మంది బీసీ ప్రతినిధులు దీక్షా కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా దీక్ష వేదికపై నుంచి మాట్లాడారు. వారు మాటల్లో ఇలా చెప్పారు.రిజర్వేషన్ డే సందర్భంగా 42 మంది బీసీ ప్రతినిధులు 42 శాతం రిజర్వేషన్ విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగంలో రాజ్యాంగభద్ధంగా అమలు చేయాలి. రాజ్యాంగం సవరణ ద్వారా 42% అధికారికంగా అమలు చేయాలి. 1902 జూలై 26న, చత్రపతి శివాజీ మనవడు చత్రపతి సాహు మహారాజ్ తన కొల్హాపూర్ సంస్థానంలో తొలిసారిగా 50% రిజర్వేషన్లను అట్టడుగు వర్గాల ప్రజలకు, స్త్రీలకు అందించారు. ఆ రిజర్వేషన్లను విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో అవకాశం కల్పిస్తూ స్త్రీ విద్య కోసం ప్రత్యేక పోరాటాలు చేశారు. స్కాలర్షిప్లతో విదేశీ విద్యార్థులకు అట్టడుగు వర్గాల ప్రజలను పంపించారు. అందులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉండడం, వారు చదువు అనంతరం ఉద్యోగం చేస్తూ సేవలందిస్తున్న సమయంలో ఈ దేశానికి అంబేద్కర్ అవసరం ఉందని తెలిసి ఉన్నత చదువుల కోసం తన కయ్యే ఖర్చు అంతా కూడా సాహు మహారాజు బరిస్తానని చెప్పి, బి.ఆర్ అంబేద్కర్ను ప్రోత్సహించారు. వారి స్ఫూర్తితో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రిజర్వేషన్లను అమలు చేసే అంశాన్ని చేర్చారు. ఈరోజు తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం 42శాతం, స్థానిక సంస్థల్లో విద్య ఉద్యోగాల అవకాశాన్ని ఇస్తామని చెప్పి బిల్లును చేసి గవర్నర్ కి పంపించడం జరిగింది. అనంతరం ఆర్డినెన్స్ కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ప్రభుత్వ ఒత్తిడి మేరకు తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి, పార్లమెంట్ సాక్షిగా ఆమోదం పొందితేనే 42% వాటా అమలు జరుగుతుందని యావత్ ప్రజానీకానికి తెలుసు. అయినప్పటికీ ప్రజల్ని మోసం చేసే ప్రయత్నంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నాయని, బీసీ మేధావులు, వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల కోసం పెట్టిన రిజర్వేషన్లు చాలా తప్పులు తడకగా ఉందని, జనాభా లెక్కల్లో కూడా చాలా తక్కువగా బీసీలను చూపెట్టారని, ఎంబీసీలకు బీసీలకు విడివిడిగా రిజర్వేషన్లను సృష్టిస్తే భవిష్యత్తులో వెనుకబాటుతనాన్ని దూరం చేసిన వాళ్ల అవుతాము. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేధావులతో చర్చించి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు అమలు నిజంగా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లను అమలు చేయకుండా బీసీలు మీ పార్టీని దూరం పెడతారు. ఈరోజు దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ నినాదం సమ సమాజ నిర్మాణం అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ జనాభా ఎంత ఉంటే



అంత వాటాను కల్పిస్తామని దేశం మొత్తం తిరుగుతున్న రాహుల్ గాంధీ, పార్లమెంట్లో ప్రైవేటు బిల్లు ఏర్పాటు చేసి బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ఒక చర్చను దేశవ్యాప్తంగా చేసి బీసీల హక్కుల కోసం పోరాడాల్సిందిగా, దీక్ష వారిని డిమాండ్ చేయడం జరిగింది. ఈడబ్ల్యూఎస్ ద్వారా బీసీలకు రావాల్సిన రిజర్వేషన్ దొడ్డి దారిన తీసుకు పోతున్నారు. ఇవన్నీ అరికట్టాలంటే బీసీ సమాజం ఏకమై ఒకతాటి మీదికి రావాల్సిన అవసరం ఉందని బీసీ మేధావులు, ప్రజలు అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా బిసి సమాజమంతా ఏకమై బీసీలకు అన్యాయం చేసిన పార్టీలను ఈ దేశం నుండి తరిమికొడతారని, లేకపోతే దేశంలోని బొంద పెడతారనేది ఈ దీక్ష ద్వారా తెలపడం జరిగింది. భవిష్యత్తులో బీసీలను ఐక్యం చేస్తూ పార్టీని ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తామని తస్మాత్ జాగ్రత్త అని అగ్రకుల పార్టీలకు హెచ్చరించారు. దీక్షకు మద్దతుగా నాయకులు దాస్యం వినయ్ భాస్కర, సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, ప్రొఫెసర్ విజయబాబు, డా. గడ్డం భాస్కర్, వేణుమాధవ్ గౌడ్, రంజిత్ గౌడ్ దార్ల రామూర్తి, చందా మల్లయ్య, బైరి రవి కృష్ణ, ఎదునూరి రాజమౌళి, సాయిని నరేందర్, కురపాటి వెంకటనారాయణ, ఎప్లాయిస్ అసోసియేషన్ నాగరాజు, ఓంకార్, తిరుణహరి శేషు, చింతం ప్రవీణ్, డా.వీరస్వామి గడ్డం కృష్ణ,డా. నాగయ్య, శ్రీధర్, రాచకొండ ప్రవీణ్,చాపర్తి కుమార్, నల్బలా రవి, వెంకటాచారి, నారాయణగిరి రాజు, కర్రే చంద్రశేఖర్, శ్రీధర్ రాజ్, జగన్ గౌడ్, ఎండ్ ఇస్మాయిల్, శ్యామ్ యాదవ్, రాచర్ల రాజేష్, కోలిపాక ప్రకాష్, కేడళ ప్రసాద్,తెలంగాణ కొమురయ్య, లక్ష్మణ్ గౌడ్, సాదినేని సుధాకర్, సోమన్న, తాటికొండ సద్గుణ, కొడపాక దేవి, శివాజీ గురుదక్షి ధనలక్ష్మి, పల్లె ప్రశాంత్, కొడిపాక సత్య,నయీమ్, మహేందర్, రఘు, రచ్చమల్లా శ్రీనివాస్, సంజయ్, అమర్, సాయి, విద్యార్థి నాయకులు, శ్రవణ్ గణేష్ మహేష్, చార్వక పాల్గొన్నారు.

# నానో యూరియా ప్లస్, నానో డిఏపి.. రైతులకు ప్రయోజనకరం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

నానో యూరియా వినియోగిస్తే రైతులకు, యూరియా కన్న ప్రయోజనం చేకూరుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్ర సహకార సొసైటీ ఆవరణలో వ్యవసాయ అధికారి దుర్గారాజు, జిల్లా ఎక్కువ మేనేజర్ డీ.నరేష్, రైతులకు నానో యూరియా ప్లస్, నానో డిఏపి వినియోగంపై అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. భారతీయ రైతాంగ సహకార సంస్థ (ఇఫ్కో) అభివృద్ధి చేసిన నానో యూరియా (ద్రవ రూపం) దేశ వ్యవసాయ రంగంలో ఒక విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టింది. సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను ప్రవేశపెట్టడం ద్వారా రైతుల ఖర్చులను తగ్గించి, పంట దిగుబడులను పెంచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుది. నానో కణాలు మొక్క కణాలలోకి సులభంగా ప్రవేశించి, మొక్క ఎదుగుదల, అభివృద్ధికి అవసరమైన నత్రజనిని అందిస్తాయి. ఉపయోగించని నత్రజని మొక్కలో నిల్వ చేయబడి, అవసరమైనప్పుడు నెమ్మదిగా విడుదల అవుతుంది. అధిక సామర్థ్యం 500 మిల్లీలీటర్ల నానో యూరియా బాటిల్ 45 కిలోల సాంప్రదాయ యూరియా బస్తాకు సమానం. అయినా నత్రజనిని మొక్కలకు మరింత సమర్థవంతంగా అందిస్తుంది. తద్వారా యూరియా వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. నానో యూరియా వాడకం వల్ల పంట దిగుబడులు 8% వరకు అధికంగా పెరిగే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది మొక్కల కిరణజన్య సంయోగక్రియను మెరుగుపరుస్తుంది. వేరు వ్యవస్థను బలోపేతం చేస్తుంది. రైతులపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. నానో యూరియా నేల, గాలి, నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందని సూచించారు . రైతులు ఈ వినూత్న ఎరువును సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలోసొసైటీ డైరెక్టర్ బాల ఎల్లం, ఇఫ్కో ఫీల్డ్ అసిస్టెంట్ బి రాజు, ప్యాక్స్ సీఈవో భార్గవ్, రైతులు పాల్గొన్నారు.




# సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్

## - కంది శ్రీనివాస రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ పట్టణం లోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజా సేవ భవన్ లో శనివారం ప్రజా దర్బార్ నిర్వహించారు.నియోజకవర్గం లోని ప్రజలు,పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ప్రజలు తమ సమస్యలను ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి కి వివరించి వినతి పత్రాలు అందించారు.సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను ప్రభుత్వ పెద్దల వద్దకు చేర్చి పరిష్కారం కోసం కృషి చేస్తానని కంది శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య,జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్,సెడ్మకే ఆనంద్ రావు,భూపెల్లి శ్రీధర్,మునిగెల విట్టల్,లోక ప్రవీణ్ రెడ్డి,జహీర్ రంజానీ,బండారి సతీష్,ముజాహిదీన్,శాంతన్ రావు,అల్చెట్టి నాగన్న,సుధాకర్ గౌడ్,రాందాస్ నాక్లే,ఎం.ఏ షకీల్,కాప్రి వెంకట్ రెడ్డి,భోజ రెడ్డి,అఫ్రోజ్,సంజీవ్ రెడ్డి,శ్రవణ్ నాయక్,భావన సింగ్,లత,సోనియా మంథని,గంటూ బాయి,కుమ్ర చంద్ర షావు తదితరులు హాజరయ్యారు.



# పచ్చదనం-పరిశుభ్రత మన బాధ్యత

## ప్రధానోపాధ్యాయుడు దండు శేఖర్

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా**

మండలంలోని మండలముడుమాల్ పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం పర్యావరణ కమిటీ (ఏకో క్లబ్) వారు విద్యార్థుల చేత పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ మాట్లాడుతూ మొక్కల పెంపకం, సంరక్షణ, బాధ్యతల గురించి విద్యార్థులకు వివరించారు.అనంతరం కమిటీ ఇంచర్జ్ ఆస్మా నిషాత్ 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఇద్దరు చొప్పున తీసుకుని కమిటీ విధులు, బాధ్యతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి కుమార్, జ్యోతి, పద్మావతమ్మ, వాలంటీర్ శిరీష, పాఠశాల సిబ్బంది యండి సోఫీ,శివమ్మ మరియు మధ్యాహ్న భోజన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మక్తల్ రైతులను ఆగం చేసి కొడంగల్ కు నీళ్ళు తీసుకోని పోతావా

## మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా**



అమరచింత మండల బి. ఆర్. ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఇండియన్ పెట్రోల్ బంక్ పక్కన ఉన్న ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మక్తల్ నియోజకవర్గం రైతుల నోట్లో మట్టి కొట్టి భీమా ప్రాజెక్టు భూత్పూర్ నుండి కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ కు సాగు నీరు తీసుకోని పోతానని చెప్పడం సమంజసం కాదని అన్నారు.అధికారం చేతిలో ఉంది కదా అని మక్తల్ రైతులకు నష్టం కలిగించే విధంగా సీఎం నిర్ణయాలు తీసుకుంటే రైతులు చూస్తూ ఊరుకోరని అన్నారు.బీమా ప్రాజెక్టు నుండి కొడంగల్ కు నీళ్ళు తరలిస్తే నర్వ, అమరచింత, ఆత్మకూరు మండలాల రైతులకు నీళ్ళు రాక కన్నీళ్లు మిగులుతాయని అన్నారు.కర్ణాటక రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్. కర్ణాటక రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ నమ్మి ఓట్లు వేసిన పాపానికి ఆ రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచారని అన్నారు. మక్తల్ నియోజక వర్గంకు సమీపంలో ఉన్న కర్ణాటక రాష్టం రాయచూరు నుండి వరి నాట్లు ఇతరతర పనుల కోసం మక్తల్ వచ్చి ప్రజలు వారి బాధలను వివరించారాని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అవినీతిలో కురుకొని పోయిందని అన్నారు. అవినీతికి చిరునామా కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రైతులకు విద్యుత్ స్తంభాలు కావాలన్నా ట్రాన్స్ఫార్మర్ కావాలన్నా అధికారులకు లంచం ఇవ్వాలని కాంగ్రెస్ వారే ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఒక్కొక్క ఇంటికి లక్ష రూపాయలు చొప్పున కాంగ్రెస్ చోట, మోట లీడర్లు వసూళ్లకు చేసుకుంటు న్నారని ఆరోపించారు.స్థానిక మంత్రికి తన శాఖ గందరగోళంగా ఉంది అని అనడం మంత్రి అవేకానికి నిదర్శనం అని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి పై మంత్రికి చిత్తశుద్ధి లేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులకు యూరియా కొరత సృష్టించి రైతులను తీవ్ర ఇబ్బందుల గురిచేస్తుందని అన్నారు. నా తండ్రి వారసత్వంగా మోటర్ డ్రైవింగ్ నాకు వచ్చిందని అన్నారు. మాది రాజకీయ కుటుంబమే కాదు వ్యవసాయ కుటుంబం అని అన్నారు. కోళ్ల వ్యాపారం నడిపినాను, బనియన్ ఫ్యాక్టరీ పెట్టినానని గుర్తు చేశారు. కెసిఆర్ హయాంలో రాష్ట్రాన్ని శరవేగంగా అభివృద్ధి చేశారని ఆయన దేవుడని ప్రజలు అంటున్నారని అన్నారు. నేను మెకానిక్ ను కాదు నేషనల్ ఛాంపియన్ రైడర్ ను. కొంతమంది అవగాహన రహితంగా నన్ను మెకానిక్ అని సంబోధిస్తుంటారని అన్నారు. నేను మెకానిక్ కాదు నేషనల్ ఛాంపియన్ రైడర్ అని అన్నారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పారని కోరారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అక్కల నరసింహులు గౌడ్,మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, ఆత్మకూరు మండల అధ్యక్షుడు ఎం. రవి కుమార్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎస్. ఏ. రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ వి. మంగమ్మ నాగభూషణ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మస్తిపురం బాల్ రెడ్డి, కొంకన్ వాని పల్లి సుధాకర్ రెడ్డి, ఎం. నరేష్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్.చిన్న బాలరాజ్, జింక రవి, మాజీ కౌన్సిలర్ లెనిన్, మాజీ సర్పంచ్ నాగేశ్వర్ రెడ్డి, రాములు గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు పై నిర్వహించిన స్టాట్యూ కమిటీ సమావేశంలో కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి పాల్గొని, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆచార్య జయశంకర్ చిత్రపటం ఉందని, అవకాశం ఉన్నచోట విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గంభీర్ రావు పేట మండలం నమాజ్ చెరువు వద్ద ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ విగ్రహ ఏర్పాటు గురించి చర్చించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చెరువు ఎఫ్.టి.ఎల్ లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టడానికి వీలు లేనందున జయశంకర్ విగ్రహం ఏర్పాటు కుదరదని కలెక్టర్ తెలిపారు. స్టాట్యూ కమిటీ సభ్యులు అంగీకారం మేరకు గంభీరావు పేట మండలంలో ఉన్న కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు, దీనికి సంబంధించి అవసరమైన తదుపరి చర్యలను రోడ్లు భవనాల శాఖ అధికారులు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశం లో ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి, ఈఈ పిఆర్ సుదర్శన్ రెడ్డి, ఈ.ఈ ఇరిగేషన్ కిషోర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# విద్య ద్వారా మాత్రమే పేదరికం నిర్మూలన సాధ్యం

## ఆన్ లైన్ తరగతులను ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించిన కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

విద్య ద్వారా మాత్రమే పేదరికాన్ని నిర్మూలించవచ్చని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. మోడల్ స్కూల్ లో విద్యార్థులకు కలెక్టర్, ఎమ్మెల్యే మ్యాథ్స్, తెలుగు, అకౌంటింగ్ ఇంగ్లీష్ పాఠాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి వారి నుండి సమాధానాలు రాబట్టారు. కిచెన్ షెడ్డు ను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం రుచిగా వండి వడ్డించాలని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఏ జిల్లాలో లేనివిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టర్ చోరువతో ప్రత్యేకంగా ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారని తెలుసుకున్న బీసి రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ను ఫోన్ ద్వారా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య ద్వారా మాత్రమే పేదరికం తగ్గిపోతుందని బలంగా విశ్వసిస్తూ పేదలు అధికంగా ఉండే ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు పోటీ పరీక్షల రాసేందుకు ఆన్ లైన్ తరగతుల ద్వారా మంచి శిక్షణ ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. ఆన్ లైన్ తరగతుల్లో దేశంలోని నిపుణులైన టీచర్లచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢీల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన సిరిసిల్ల జిల్లాలోని పిల్లలకు కూడా అందిస్తున్నామని అన్నారు. ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచింగ్ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు 3 సంవత్సరాలు చాలా కీలక సమయమని, దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు. ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో ప్రారంభం అవుతాయని అన్నారు. కాలిక్యులస్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఎలక్ట్రో మ్యాగ్నెటిసమ్ వంటి ముఖ్యమైన పాఠ్యాం శాలను కాన్సెప్ట్ పక్కాగా నేర్చుకోవాలని అన్నారు. ఆన్ లైన్ తరగతులలో మన సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉందని, ప్రతి విద్యార్థి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఆన్ లైన్ తరగతులు శిక్షణ సౌకర్యం విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపారని అన్నారు. మోడల్ స్కూల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని విజయవంతం కావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. శనివారం, ఆదివారం, సెలవు రోజుల్లో కూడా విద్యార్థులు కొంత సమయం చదువు కోసం వెచ్చించాలని అన్నారు. గ్రాడ్యుయేషన్ మంచి కళాశాలలో చేసేందుకు ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం బాగా చదువుకుంటేనే జీవితం బాగా ఉంటుందని అన్నారు. అనంతరం పాఠశాలలో మోటర్ సమస్య ఉందని కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకొని రాగా, అవసరమైన 1.5 హెచ్.పి మోటర్, ఇతర అవసరాలకు, మరమ్మ తులకు, సమస్యలు పరిష్కారానికి నిధులను మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం దివ్యాంగుల ఆర్థిక పునరావాసం క్రింద డి.భాగ్యలక్ష్మి , ఇల్లంతకుంట బ్యాంగిల్ స్టోర్స్ కంగన్ హాల్ పెట్టుకోవడం కోసం రూపాయలు 50,000 నాన్ బ్యాంకింగ్ 100% సబ్సిడీతో కూడిన లోన్ మంజూరు చేసి చెక్ అందచేసారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, తాసిల్దార్, ఎంపీడీవో, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వాలు మారిన రోడ్ల పరిస్థితులు మారడం లేదు

## హెూరువానలో నిరసన తెలిపిన బీజేపీ కార్యకర్తలు

## బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

భారతీయ జనతా పార్టీ పటాన్చెరు మండల అధ్యక్షులు కావలి వీరేశం ఆధ్వర్యంలో ప్రభుత్వాలు మారినా రోడ్ల పరిస్థితి మారడం లేదని పటాన్చెరు నియోజకవర్గం బీజేపీ కార్యకర్తలు రోడ్ పైనే హెూరు వానను సైతం లెక్కచేయక శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ పటాన్చెరు నుండి ఇంద్రేశం మీదుగా చిన్న కంజర్ల పెద్దకంజర్ల శివానగర్ మీదుగా దౌల్తాబాద్ జిన్నారం వెళ్లే ప్రధాన రహదారులన్నీ గత ఆరేడు సంవత్సరాలుగా గుంతలమయమై అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు నిత్యం ఈ రోడ్లపై వివిధ గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతూ ప్రయాణం సాగిస్తున్నారని ప్రజల ఇబ్బందులు ఈ ప్రభుత్వానికి పట్టవా అని ఆమె ప్రభుత్వాన్ని నీలాదీశారు రోడ్లన్ని నాట్లు వేసుకోవడానికి అనుగుణంగా తయారైనాయని అన్నారు ప్రభుత్వానికి ప్రజల సమస్యల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు చిత్తశుద్ధి ఉంటే ఈ రోడ్లను వెంటనే వేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి జిల్లా నాయకులు అల్లం రాజిరెడ్డి జిన్నారం మండల అధ్యక్షులు జగన్ రెడ్డి మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు కూతురు రవీందర్ మండల ఉపాధ్యక్షులు ధనుంజయ గౌడ్ నాగరాజు మల్లేశం యాదవ్ యువ మోర్చా అధ్యక్షులు బాలకృష్ణ యాదవ్ సీనియర్ నాయకులు గణపతిరాజ సంజీవ్ కుమార్ మండల నాయకులు వేణుగోపాల్ నవీన్ కుమార్ మండల కార్యదర్శి సురేష్ శక్తి కేంద్రం ఇంచార్జ్ విష్ణువర్ధన్ రాకేష్ కే మల్లేశం నాగేష్ శక్తి కేంద్ర ఇన్చార్జులు పోలింగ్ బూత్ అధ్యక్షులు నాగరాజు విష్ణువర్ధన్ రవీందర్ శివానగర్ గ్రామస్తులు జిన్నారం మండల కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు



# డ్రై డే ప్రోగ్రాం

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద**

దస్నాపూర్ సబ్ సెంటర్ యందు కాలనీ వాసులచేత పాత కుండీలోని, టైర్ లలో నీటిని పారపోఇస్తూ దోమలు ఏ విధంగా వృద్ధిచేందుతాయో ఇంటి చుట్టూ ఇండ్లలోని నిల్వనీటిని పారాపోయి%శీ%చాలని వివరిస్తున్న హెల్త్ సూపర్ వైజార్ బొమ్మెత సుభాష్, కాలనీ వాసులు చాటే బాలాజీ, జల్లారపు గంగన్న,మహేష్ అయ్యా, విట్టల్ గౌడ్, దొంగరి గంగయ్య,ఎక్స్ ఆర్మీ జవానులు రాహుల్ పోలె, గోవింద్ రావు కాలానివాసులు పాల్గొన్నారు.



# పిఎం శ్రీ క్రింద బాల్కొండ జెడ్పి స్కూల్..

## ఏఆర్, వీఆర్ ల్యాబ్ మంజూరు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా పథకంలో ఎంపికైన పాఠశాలల్లో సాంకేతిక విద్యను అమలు చేస్తూ ఆధునిక పరిశోధన కేంద్రాలుగా మారుస్తోందని బాల్కొండ మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ పేర్కొన్నారు. ఇంటర్నెట్ తో కూడిన కంప్యూటర్ విద్య, డిజిటల్ తరగతులు, కనీస వసతి సౌకర్యాల కోసం నిధులు మంజూరు చేస్తున్న కేంద్రం కొత్తగా ఏఆర్ (అగ్మెంటెడ్ రియాల్టీ), వీఆర్ (వర్చువల్ రియాల్టీ) ల్యాబోరేటరీలను అందుబాటులోకి తీసుకువచ్చిందని, పైలెట్ ప్రాజెక్టులో మొదటి విడత నిజామాబాద్ జిల్లాలోని 10 పీఎం శ్రీ పాఠశాలల్లో బాల్కొండ పాఠశాలను కూడా ఎంపిక చేశారని తెలిపారు. ఈ ల్యాబ్ ఖరీదు సుమారు తొమ్మిది లక్షలు ఉంటుందని అన్నారు. ఏఆర్, వీఆర్ ల్యాబ్లతో ఆస్ట్రోనమీ (ఖగోళ శాస్త్రం), రెండవ ప్రపంచ యుద్ధం, గుండె పనితీరు, మానవ శరీరంలోని అవయవాల కదలికలు, నాటి చరిత్రలు తదితర సబ్జెక్టుల వారీగా బోధన చేసే సమయంలో విద్యార్థులు ప్రత్యక్ష అనుభూతికి లోనవుతారు. సాధారణ స్థాయి విద్యార్థి నుంచి బాగా చదువుకునే విద్యార్థి వరకు ఏఆర్, వీఆర్ బోధన పరికరాలతో టీచర్ చెప్పే విషయాలను శ్రద్ధగా విని అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ల్యాబ్ మెటీరియల్ వినియోగం, నిర్వహణ కోసం పాఠశాలకు ఫిజికల్ టీచర్ నియామకం జరుగుతుందన్నారు.




# రాబోయే బీహార్ ఎన్నికలను బీజేపీ తారుమారు చేయాలని చూస్తుంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల కేంద్రంలో సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ హాజరై మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ విలువలపై దాడి అని ఆయన అన్నారు. కాషాయ పార్టీకి ఈసీ ఏజెంట్‌గా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల్లో ఓడిపోతామని బీజేపీకి తెలుసు. అందువల్లే ఇంత తక్కువ సమయంలో పూర్తి ఓట్ల సవరణను నిర్వహించేలా వారు ఎన్నికల కమిషన్‌ను ఉపయోగించారు. ఆ సవరణలో, ఓటర్ల జాబితా నుంచి 52 లక్షల ఓట్లను తొలగించాలని నిర్ణయించారు. మీరు (బీజేపీ) పోల్ ప్యానెల్‌ను ఆ పార్టీకి ఎన్నికల ఏజెంట్‌గా చేశారని అన్నారు. రాజ్యాంగ అధికారాన్ని ఈసీ రాజీ పడి, దాని కార్యాలయంతో ముడిపడి ఉన్న "ప్రతిష్టను నాశనం" చేసిందని కరత్ విమర్శించారు."ఒక రాజ్యాంగ సంస్థ గురించి ఇలా చెప్పడానికి నాకు బాధగా ఉంది. కానీ వారు ఈ కసరత్తు నిర్వహించిన విధానం, స్వతంత్ర సంస్థగా కాకుండా, బీజేపీ ఎన్నికల ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారని చూపిస్తోంది" అని ఆయన ఆరోపించారు.కేంద్రం మొదట్లో బీహార్‌లో ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను సమర్థించి ప్రభావితమైన ఓటర్లు విదేశీయులు లేదా అక్రమ వలసదారులు అని ఆరోపించిందని ఆయన పేర్కొన్నారు. "ఇప్పుడు గ్యాస్ బెలూన్ పగిలిపోయిందనీ, అసలు ఆ వ్యక్తులు వారి నివాసాలలో లేరని వారు చెబుతున్నారు" అని అన్నారు. "భారతదేశంలో కోట్లాది మంది వలస కార్మికులు ఉన్నారు. ఎవరైనా పని కారణంగా ఇంటి నుంచి దూరంగా ఉంటే, వారు తమ ఓటు హక్కును కోల్పో వాల్సిందేనా?"అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్య బ్రిటిష్ పాలనను గుర్తుకు తెస్తుందని పేర్కొంటూ, కార్మిక వర్గాల ఓటు హక్కును తొలగించే ప్రయత్నాలు వలస రాజ్యాల కాలం నాటి ఆంక్షలను ప్రతిధ్వనిస్తాయని జాన్ వెస్లీ అన్నారు. ఇది ఆస్తి యజమానులకు మాత్రమే ఓటు వేయడానికి వీలు కల్పిస్తుందని చెప్పారు."రాజ్యాంగం ప్రతి భారతీయ పౌరుడికి ఓటు హక్కును కల్పిస్తుంది. వీరు రోడ్లు నిర్మిస్తున్నందున లేదా నిర్మాణ ప్రదేశాలలో పనిచేస్తున్నందున ఇంట్లో ఉండకపోవచ్చు" అని ఆమె అన్నారు.బీజేపీ మిత్రపక్షమైన టీడీపీ లేవనెత్తిన అభ్యంతరాలను ఉటంకిస్తూ, సవరణ ప్రక్రియకు వ్యతిరేకంగా ఇండియా బ్లాక్‌కు మించి సీపీఐ(ఎం) విస్తరించిందని వివరించారు."ఇది ప్రస్తుతం సీట్లు లేదా పొత్తుల గురించి కాదు. ఓటు హక్కును కాపాడుకోవడానికి మొత్తం ప్రతిపక్షాలు ఐక్యమయ్యాయి" అని ఆమె అన్నారు. అంతేకాక ప్రధాని మోడీపై దాడి చేస్తూ, ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ సమావేశం కీలక చర్చల సమయంలో ఆయన గైర్హాజరవుతున్న తీరును జాన్ వెస్లీ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్, జీ.ఎస్. గోపి, పార్టీ సీనియర్ నాయకులు మహమూద్, అమరచింత మండల నాయకులు బి. వెంకటేష్,ఆర్. ఎన్. రమేష్,ఎస్. అజయ్, అనంతమ్మ, రాఘవేంద్ర ఆత్మకూరు మండల కార్యదర్శి ఎస్.రాజు, మదనపురం మండల కార్యదర్శి వెంకటరాములు, నాయకులు నరసింహ, మహేష్, బుచ్చన్న, శ్యాంసుందర్, టి.గోపాల్, పి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# చంద్ర ఘడ్ గ్రామంలో స్వచ్ఛతనం పచ్చదనం.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా**

.స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025,పరిశీలనలో భాగంగా అమరచింత మండలంలోని చంద్రఘడ్ గ్రామాన్ని సందర్శించిన బృందం.
అమరచింత మండలంలోని చంద్రఘడ్ గ్రామంలో ఎంపీడీవో శ్రీ రామ్ రెడ్డి మండల పంచాయతీ అధికారి నరసింహయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ బృందం వెంకటేష్ గ్రామంలోని స్వచ్ఛతనం పచ్చదనం తడి చెత్త పొడి చెత్త, ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు చెత్త తరలించడం తడి చెత్త పొడి చెత్త వేరు చేసి కంపోస్టు ఎరువులు ఎలా తయారు చేస్తారో,పరిశీలించడం వాటితో పాటు గ్రామాలలో మురుగు కాలువల పరిస్థితి ప్రతి ఇంటికిస్వచ్ఛభారత్ మిషన్ లు మంజూరి అయిన మరుగుదొడ్ల నిర్మాణం వాటి యొక్క స్థితిగతులు గ్రామాలలో ఉన్న లబ్ధిదారులు ఇంకుడు గుంతలు నిర్మాణం, అంగన్వాడీ భవనము ప్రాథమికోన్నత పాఠశాల భవనములలో మరుగుదొడ్ల మరియు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు,వర్షపు నీటి ఇంకుడు గుంతలు నిర్మాణం మరియు వంట గదులు పరిశుభ్రత వంటి అంశాలు పరిశీలించి వాటికి సంబంధించిన ర్యాంకింగ్ ఇవ్వడానికి ఇట్టి బృందం పరిశీలించడం జరిగినది, ఇట్టి కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి సరిత, ఫీల్డ్ అసిస్టెంట్ బాల్ రెడ్డి ,ఎపిఓ రఘుపతి రెడ్డి టీ. ఏ.బాలరాజు , సమద్ లు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



# భారత సైనిక వ్యవస్థ మరింత పటిష్టం

## భవిష్యత్ ముప్పును ఎదుర్కొనేలా వ్యూహం

## దళాలతో కలిపి ప్రత్యేకంగా రుద్ర విభాగం

## సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడి

న్యూఢిల్లీ,జూలై26(సమయజ్యోతి):

పాక్‌తో యుద్ధం, చైనాతో సరిహద్దు వివాదాల నేపథ్యంలో భారత సైన్యం ఎప్పటికప్పుడు వ్యూహాలను మారుస్తూ బలోపేతం అవుతోంది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌లో మన బలగాల సత్తా చాటాయి. అయితే దీనిని మరింత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో శత్రుమూకల ఆట కట్టించేలా భారత సైన్యంలో ఓ శక్తిమంతమైన దళం ఏర్పాటైంది. భవిష్యత్తు ముప్పును ఎదుర్కొనేలా 'ఆల్ ఆర్మ్స్ బ్రిగేడ్'ను ఏర్పాటుచేసినట్లు సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. దీనికి 'రుద్ర' అని పేరు పెట్టినట్లు తెలిపారు. శనివారం 'కార్గిల్ విజయ్ దివస్ ' సందర్భంగా ఆయన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రుద్ర ఏర్పాటును ప్రస్తావించారు. భారత సైన్యం ప్రస్తుత సవాళ్లను విజయవంతంగా ఎదుర్కోవడంతో పాటు- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉండేలా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు- జనరల్ ద్వివేది వెల్లడించారు. పదాతిదళం, యాంత్రిక పదాతిదళం, సాయుధ యూనిట్లు- ఫిరంగిదళం, ప్రత్యేక దళాలు, మానవరహిత వైమానిక వ్యవస్థలు వంటి వ్యవస్థలతో కూడిన దళం ఇదని వెల్లడించారు. అన్ని దళాలకు ఇందులో భాగస్వామ్యం ఉంటుంది. సరిహద్దులోని శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేందుకు భైరవ్ అనే లైట్ కమాండో బెటాలియన్ యూనిట్లను కూడా ఏర్పాటు-చేసినట్లు- తెలిపారు. కాగా.. ఇప్పటికే రెండు పదాతిదళ బ్రిగేడ్‌లు రుద్రలో భాగమైనట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ఆయన మాట్లాడారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలచివేసిందన్నారు. దీనికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదాన్ని సహించేది లేదనే గట్టి సందేశాన్ని పాకిస్థాన్‌కు ఇచ్చామన్నారు. దేశ ప్రజల విశ్వాసం, ప్రభుత్వం ఇచ్చిన స్వేచ్ఛ కారణంగా ఇది సాధ్యమైందన్నారు. మన ఐక్యత, సార్వభౌమత్వాన్ని సవాలు చేయడంతో పాటు- ప్రజలకు హాని చేయాలని చూసేవారికి ఇది సరైన సమాధానం చెప్పిందన్నారు. పాక్‌లోని ఉగ్రమూకల సదుపాయాలను నేలమట్టం చేయడంతో పాటు- ఆ దేశ దుందుడుకు చర్యలను కూడా అరికట్టామన్నారు. భారత్ నిర్ణయాత్మకమైన విజయం సాధించిందని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు భారత వాయుసేన ఘనంగా నివాళులర్పించింది. కార్గిల్ యుద్ధం నాటి చిత్రాలతో ప్రత్యేక వీడియోను రూపొందించింది. ఆ వీడియోను వాయుసేన తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకుంది. అమరవీరుల ధైర్యం, త్యాగం దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొంది. 1999 మే-జులై మధ్య భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. ముజాహిదీన్ల ముసుగులో నియంత్రణ రేఖ దాటి భారత భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన శత్రు సైన్యాలు కార్గిల్‌లో ఖాళీగా ఉన్న కీలక స్థావరాలను వశం చేసుకున్నాయి. వీరి ఆక్రమణను తెలుసుకున్న భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్'ను ప్రారంభించి.. ఎదురుదాడి చేసి స్థావరాలను తిరిగి సొంతం చేసుకుంది. ఇది జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు పూర్తయింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జులై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించుకుంటూ అమరవీరులకు నివాళులర్పిస్తున్నారు.

# కార్గిల్ యుద్ధవీరుల సంస్మరణ

## నివాళి అర్పించిన రాష్ట్రపతి, ప్రధాని

న్యూఢిల్లీ,జూలై26(సమయజ్యోతి):

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ.. అమర జవాన్లకు నివాళులు అర్పించారు. నాటి యుద్ధంలో పాక్‌పై విజయం కోసం జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రధాని, రాష్ట్రపతితో పాటు- త్రివిధ దళాధిపతులు కూడా అమర జవాన్‌లకు నివాళులు అర్పించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్‌లకు తాను నివాళులు అర్పిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్ వేదికగా స్పందించారు. దేశ సైనికుల ధైర్యసాహసాలు, సడలని పట్టు-దలకు ఈ రోజు చిహ్నమని వ్యాఖ్యానించారు. వారి త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కూడా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత మాత బిడ్డల ధైర్యసాహసాలు, త్యాగాలను ఈ రోజు గుర్తుకు తెస్తోందని అన్నారు. భారత్ సగర్వంగా తలెత్తుకునేలా జవాన్‌లు తమ జీవితాలను అంకితం చేశారని వ్యాఖ్యానించారు. 1999లో పాక్‌పై యుద్ధంలో విజయాన్ని, అమర జవానుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఏటా జులై 26న భారత్‌లో కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 1999 మేలో పాక్ సైనికులు ఉగ్రవాదుల వేషాల్లో భారత్‌లోకి చొరబడ్డారు. కార్గిల్ ప్రాంతంలోని ఎత్తైన భూభాగాలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. పాక్ ఆట కట్టించేందుకు భారత్ ఆపరేషన్ విజయ్‌ను ప్రారంభించింది. కఠిన వాతావరణ పరిస్థితులకు ఎదురు నిలిచిన భారత జవాన్లు అద్భుత పోరాట పటిమతో పాక్ సైనికులను తరిమి కొట్టి భారత్ భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. దాదాపు రెండు నెలల పాటు- ఈ ఆపరేషన్ సాగింది. విజయం సాధించామని భారత్ జులై 26న అధికారికంగా ప్రకటించింది. ఇక ఈ ఆపరేషన్ సందర్భంగా 527 మంది సైనికులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు.

# టూవీలరన్‌ను ఢీకొన్న ట్యాంకర్

## తండ్రీ కూతుళ్ల దుర్మరణం

రంగారెడ్డి,జూలై24(సమయజ్యోతి):

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ చౌరస్తాలో శనివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. ట్యాంకర్ లారీ ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న తండ్రి, కుమార్తె మృతి చెందారు. సీఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. షాద్‌నగర్‌కు చెందిన మచ్చేందర్.. శంషాబాద్ వర్ధమాన్ కళాశాలలో బీటెక్ చదువుతున్న తన కుమార్తె మైత్రిని కాలేజీకి పంపించేందుకు బైక్‌పై బస్టాప్‌కు బయలుదేరారు. షాద్‌నగర్ చౌరస్తా వద్దకు రాగానే వీరి ద్విచక్రవాహనాన్ని ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. మచ్చేందర్ ఘటనాస్థలిలోనే మృతి చెందగా, మైత్రికి తీవ్రగాయాలై లారీ టైర్ల మధ్యలో ఇరుక్కు పోయింది. కాపాడండి అంటూ మైత్రి చేసిన ఆర్తనాదాలు స్థానికులను కంటతడి పెట్టించాయి. ప్రమాదం జరిగిన వెంటనే అతి కష్టమ్మీద తన మొబైల్‌ను సమీపంలో ఉన్న ఓ వ్యక్తికి ఇచ్చి కుటుంబ సభ్యులకు ఫోన్ చేయాలని ప్రాధేయపడటం అక్కడి వారిని కన్నీరు పెట్టించింది. అదే సమయంలో స్నేహితురాలి నుంచి మైత్రికి ఫోన్లు రావడంతో.. స్థానికులు ప్రమాదం విషయం చెప్పి ఆమె బంధువులకు సమాచారం అందేలా చేశారు. కాసేపటికి మైత్రి కూడా కన్నుమూసిందని సీఐ తెలిపారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# బీహార్‌లో మరో దారుణ ఘటన

## అంబులెన్స్‌లో నిస్సహాయ యువతిపై అత్యాచారం

పాట్నా,జూలై24(సమయజ్యోతి):

అసెంబ్లీ ఎన్నికల ముందు బీహార్‌లో మరో దారుణం వెలుగు చూసింది. ఈ మధ్య వరుస హత్యలతో రాష్ట్రం అట్టుడుకుతోంది. తాజాగా అంబులెన్స్‌లో ఓ యువతిపై ఇద్దరు సామూహిక అత్యాచారానికి పాల్పడడం తీవ్ర కలకలం రేపుతోంది. బీహార్‌లోని బోధ్‌గయ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జూలై 24న బీఎంపీ-3 పరేడ్ గ్రౌండ్‌లో హోంగార్డు నియామకాలు జరిగాయి.. రేసులో పాల్గొన్న ఒక యువతి స్పృహ కోల్పోయింది. అక్కడే ఉన్న అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. అయితే ఇదే అదునుగా భావించిన అంబులెన్స్ డ్రైవర్, టెక్నీషియన్.. నిస్సహాయ స్థితిలో ఉన్న ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అయితే జరిగిన ఘోరాన్ని బాధితురాలు పోలీసులకు తెలిపింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు విఆరణ చేపట్టారు.

# మణిపూర్‌లో భద్రతా బలగాల దాడులు

## పలు ప్రాంతాల్లో భారీగా ఆయుధాలు స్వాధీనం

ఇంఫాల్,జూలై26(సమయజ్యోతి):

మణిపూర్‌లో భద్రతా బలగాలకు కీలక విజయం లభించింది. ఆ రాష్ట్రంలో గత రెండేళ్లుగా కొనసాగుతున్న హింసనను అడ్డుకుని, శాంతిభద్రతలను పునరుద్ధరించే లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్‌లో భద్రతా బలగాలు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం రాష్ట్రంలోని 5 లోయ ప్రాంత జిల్లాల్లో నిర్వహించిన ఆపరేషన్లలో భారత ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. నిఘా సమాచారం మేరకు ఆపరేషన్ నిర్వహించినట్లు- ఐజీ కబీబ్ తెలిపారు. మణిపూర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్, అస్సాం రైఫిల్స్ సిబ్బంది ఇంఫాల్ తూర్పు, ఇంఫాల్ పశ్చిమ, తౌబాల్, కాక్చింగ్, బిష్ణుపూర్ జిల్లాల్లో సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. 90 గన్స్, 728 రౌండ్ల మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆయుధాలలో మూడు ఆఔ సిరీస్ రైఫిల్స్, ఒక16 రైఫిల్, ఒక ఒకాఅ÷ూ లైట్ మెషిన్ గన్, ఐదు ఒకాఅ÷ూ రైఫిల్స్, నాలుగు సెల్ఫ్-లోడింగ్ రైఫిల్స్ (÷ూరలు) రైఫిల్, .303 క్యాలిబర్ నాలుగు రైఫిల్స్, ఏడు పిస్టల్స్ ఉన్నాయి.20 కార్బైన్‌లు, ఎనిమిది రైఫిల్స్, 20 సింగిల్-బోర్ యాక్షన్ గన్‌లు, మూడు యాంటీ--రియోట్ గన్‌లు, ఒక లాథోడ్ గన్, మూడు డబుల్-బ్యారెల్ గన్‌లు, ఆరు బోల్ట్ యాక్షన్ గన్‌లు, మూడు రెండు అంగుళాల మోర్టార్‌లు, స్థానికంగా తయారు చేసిన పైప్ గన్ ఉన్నాయి. ఇవే కాకుండా గ్రెనేడ్స్, మోర్టార్ షెల్స్, ఐఈడీలు, ట్యూబ్ లాంచర్లు, మ్యాగజైన్స్, వైర్‌లెస్ హ్యాండ్ సెట్స్ ఉన్నాయి.

# విజయవాడ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

## అదుపుతప్పి డివైడరను ఢీకొన్న వాహనం

## ఇద్దరు పోలీస్ అధికారుల మృత్యువాత

హైదరాబాద్,జూలై26(సమయజ్యోతి):

యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ఖైతాపూర్ వద్ద ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న పోలీసు అధికారుల కారు అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యింది. ఇందులో ఇద్దరు అధికారులు మృతి చెందారు. మృతులు ఇద్దరూ ఏపీకి చెందిన డీఎస్పీలు చక్రధర్‌రావు(57), శాంతారావు(54)గా గుర్తించారు. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న స్కార్పియో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి.. రోడ్డు అవతలివైపు పడింది. అటుగా వస్తున్న లారీ.. స్కార్పియోను ఢీకొట్టడంతో వాహనం ముందు భాగం నుజ్జునుజ్జయింది. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని వాహనంలో ఇరుక్కుపోయిన మృత దేహాలను బయటకు తీశారు. మృతులిద్దరూ ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్‌లో పనిచేస్తున్నట్లు గుర్తించారు. ప్రమాదంలో ఏఎస్పీ కోకా రామ్ ప్రసాద్, డ్రైవర్ నర్సింగరావుకు తీవ్ర గాయాలయ్యాయి. నర్సింగరావును ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అదనపు ఎస్పీ రామ్‌ప్రసాద్‌కు పక్కటెముకలు, కాలు ఫ్రాక్చర్ అయింది. నర్సింగరావు భుజం ఫ్రాక్చర్ అయిందని, ఇద్దరికీ ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

# నకిలీ సర్టిఫికెట్ల ముఠా పట్టివేత

హైదరాబాద్,జూలై26(సమయజ్యోతి):

నగరంలో నకిలీ సర్టిఫికెట్లు విక్రయిస్తున్న ఇద్దరిని శంషాబాద్ పోలీసులు పట్టుకున్నారు. అందిన సమాచారం మేరకు కేపీహెచ్‌బీలోని శ్రీ వ్యాస కన్సల్టెన్సీ పేరుతో నకిలీ బీకాం , బీటెక్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ఆకాసపు హరీష్ , మావూరి మహేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరికి విజయవాడకు చెందిన మోహన్ అనే వ్యక్తి సహాయం చేసినట్లు- పోలీసులు వివరించారు. సర్టిఫికెట్ల కోసం డబ్బులు వసూలు చేసి, అసలు ధ్రువపత్రాల్లేకుండానే 46 మందికి నకిలీ సర్టిఫికెట్లు-, 24 మంది వీటి ద్వారా విదేశాలకు ప్రయాణం చేశారని పోలీసులు గుర్తించారు. నిందితుల నుంచి 2 మొబైల్ ఫోన్లు, ఒక డెస్క్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు. నకిలీ డాక్యుమెంట్ల ఆధారంగా విదేశీ వీసాలు పొందిన అభ్యర్థుల కోసం వివరాలు సేకరిస్తున్నారు. అనంతరం నిందితులను కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భద్రాద్రి వద్ద పెరుగుతున్న గోదావరి మట్టం

భద్రాచలం,జూలై26(సమయజ్యోతి):

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరిలో క్రమంగా నీటిమట్టం పెరుగుతున్నది. శనివారం 11 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 34.4 అడుగులకు చేరింది. దీంతో స్నాన ఘట్టాల ప్రాంతం వద్ద మెట్లు- వరద నీటిలో మునిగిపోయాయి. ఎగువ నుంచి వస్తున్న వరదతో నీటిమట్టం మరింత పెరుగుతుందని అధికారులు తెలిపారు. వరద ఉధృతి నేపథ్యంలో లోతట్టు- ప్రాంతాల ప్రజలకు హెచ్చరికలు జారీచేశారు. కాగా, దుమ్ముగూడం మండలం పర్ణశాల వద్ద పర్యాటక ప్రదేశం నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగిపోయింది. దీంతో పర్యాటకులను ఆపివేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు కూడా భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. ఈ నేపథ్యంలో లోతట్టు- ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నారు.

# నేతలకన్నా పార్టీయే సుప్రీం

## కాంగ్రెస్ బిసి పాలిటిక్స్ పేరుతో మోసం

## బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు

మహబూబ్ నగర్,జూలై26(సమయజ్యోతి):

బీజేపీలో ఎంత పెద్ద నాయకుడైన సరే పార్టీనే సుప్రీమని తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు స్పష్టం చేశారు. పార్టీ ముందు అంతా ఒక్కటేనని అన్నారు. శనివారం రామచందర్ రావు మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎమ్మెల్సీగా నన్ను గెలిపించిన పాలమూరు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. పాలమూరు నుంచి ఇంకా వలసలు తగ్గలేదని.. పాలమూరు జిల్లా బిడ్డగా సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని పట్టించుకోవాలని కోరారు. కాంగ్రెస్ కులగుణన ఒక బూటకమని.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం ప్రజలన మోసం చేయడమేనని విమర్శించారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని తేల్చి చెప్పారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు రిజర్వేషన్లు ఎలా ఇస్తారని అన్నారు. దీనికి బిజెపి వ్యతిరేకమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తిరగటమే సరిపోయిందని.. రాష్ట్రంలో పరిపాలనా ఆటకెక్కిందని దుయ్యబట్టారు. పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి రేవంత్ రెడ్డికి లేనే లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. పాలమూరు జిల్లా భవిష్యత్‌లో బీజేపీ అడ్డాగా మారుతోందని ధీమా వ్యక్తం చేశారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ దుష్ప్రచారం

## మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్‌రావు

హైదరాబాద్,జూలై26(సమయజ్యోతి):

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. తెలంగాణ నుంచి ఇద్దరికి కేంద్రమంత్రి పదవులు దక్కాయని, వారిలో ఒకరు బీసీ నేతని గుర్తు చేశారు. బీజీ రిజర్వేషన్లపై చర్చించేందుకు ఎక్కడికైనా వస్తానన్నారు. అలాగే రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలు గుర్తించాలని అన్నారు. బీసీలు 56 శాతం ఉంటే.. ముగ్గురికే రాష్ట్ర మంత్రి పదవులు ఇచ్చారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ చేయాలన్నారు. కేటీఆర్, ఎంపీ సి.ఎం.రమేశ్ అంశంపై పార్టీలో చర్చిస్తాం. హెచ్‌సీయూ భూముల అంశంలో కేటీఆర్ బట్టకాల్చి మాపై వేశారు. నాపై, కొండా విశ్వేశ్వర్‌రెడ్డిపై ఆరోపణలు చేశారని రఘునందన్‌రావు అన్నారు.

# అత్యంత విశ్వసనీయ నేతగా మోడీ

## గ్లోబర్ లీడర్ సర్వేలో ప్రధాని టాప్

న్యూఢిల్లీ,జూలై26(సమయజ్యోతి):

ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరోసారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన ఆధిక్యాన్ని నిలుపుకున్నారు. సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వేను నిర్వహించారు. ఈ సర్వేలో ప్రధాని నెం.1గా నిలవడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వీయ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు- ప్రపంచవ్యాప్తంగా మిలియన్‌ల మంది ప్రజల గౌరవాభిమానాలు చూరగొన్న నేతగా ప్రధాని నిలిచారని అన్నారు. అత్యధిక అనుకూల రేటింగ్స్ కలిగిన నేతగా ఉన్నారంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. బలమైన నాయకత్వం, ప్రపంచవ్యాప్తంగా గౌరవాభిమానాలు పొందే నేత సారథ్యంలో భారత్ భద్రంగా ఉందని కామెంట్ చేశారు. మార్నింగ్ కన్సల్ట్ నిర్వహిస్తున్న సర్వేల్లో మోదీ 2021 నుంచి ప్రథమ స్థానంలోనే కొనసాగుతున్నారు. సర్వేల్లో ప్రధానికి మద్దతుగా నిలుస్తున్న వారి సంఖ్య 70 శాతానికి పైగానే ఉంటోంది. 2022 సర్వేలో కూడా 13 ప్రపంచం నేతల్లో జనాదరణ పరంగా ప్రధాని టాప్‌లో నిలిచారు. ఇక 2023 నాటి సర్వేలో ఆయన అప్రూవల్ రేటింగ్స్ 76 శాతానికి ఎగబాకాయి. గతేడాది ఫిబ్రవరిలో జరిగిన సర్వేలో విశ్వసనీయత రేటింగ్స్ గరిష్ఠంగా 78 శాతాన్ని తాకాయి. ఇక తాజా సర్వేలో ప్రధాని తర్వాతి స్థానంలో దక్షిణ కొరియా నేత లీ జే మ్యూంగ్ ఉన్నారు. 59 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో రెండో స్థానంలో నిలిచారు. ఆ తరువాతి స్థానాల్లో అర్జెంటీ-నా నేత జేవియర్ మైలీ (57 శాతం), కెనడా అధినేత మార్క్ కార్నీ (56 శాతం) ఉన్నారు. ఇక ఈ జాబితాలో 44 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.

# జూదంతో సర్వ నాశనం!

## ( ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,జూలై26(సమయజ్యోతి):

చెడు వ్యసనాలను, దురాచారాలను ఏ సందర్భంలోనూ ఎవరూ ప్రోత్సహించ కూడదు. జూదం, వేట, స్త్రీ, మద్యపానం, దేశదిమ్మరితనం, నిద్ర... ఈ వ్యసనాలు కలిగిన ప్రభువులు శీఘ్రంగా వినాశనం చెందుతారని చాణక్యుడి సూక్తి. నిజానికి ఏ వ్యసనమైనా మనిషికి మేలు చేయదు. మనిషిలోని చెడుగుణాలు ఎప్పుడూ అతడి పతనానికే దారితీస్తాయి. ఋగ్వేదంలో ఎన్నో సూక్తులు ఉన్నాయి. వాటిలో అక్షసూక్తం అని ఒకటుంది. దాంట్లో జూదగాణ్ని ఉద్దేశించి వేదం 'ఓ జూదరీ, నీకు విలువ ఉండదు... నీ జూదం కారణంగా నీ సంతానానికి గౌరవం ఉండదు. నీకు బంగారం కూడా ఇనుప వస్తువులా కనిపిస్తుంది. జూదం కారణంగా మొత్తం కుటుంబాన్ని నాశనం చేసుకున్న నిన్ను బంధువులు, స్నేహితులు... అందరూ సంతలో అమ్మకానికి పెట్టిన బక్కచిక్కిన ముసలి గుర్రంలాగా చూస్తూ నవ్వుకుంటారు తప్ప- ఒక్కరూ సహాయం చేయడానికి ముందుకు రారు. మానుకో ఆ వ్యసనాన్ని, కాపాడుకో కుటుంబాన్ని' అంటుంది. ఎంత మంచిమాట అది! మద్యపాన సేవనం ప్రమాదం, అనారోగ్య హేతువే కాదు సంఘంలో పరువు ప్రతిష్ఠలను సైతం అది దిగజారుస్తుంది. అందుకే 'మనసు స్వభావం చంచలత్వం. కేవలం అభ్యాసం ద్వారానే దాన్ని నియంత్రించగలం అని గీతలో శ్రీకృష్ణుడు ఉపదేశించాడు. నిత్యం బాహ్యవిషయాల వైపు పరుగులిడుతూ చెడు అలవాట్లకు బానిసైన మనసును సన్మార్గంలో పయనించేలా అభ్యాసం చేయాలి. మానసిక ప్రశాంతతను, బుద్ధిని, ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేసే దేన్నయినా సరే మనిషి విడిచిపెట్టాలి అన్నారు స్వామి వివేకానంద. ఇలా చేస్తేనే మనిషి మనిషిగా మంచివాడుగా నిలబడతాడు.

# సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు

హైదరాబాద్,జులై 26(సమయజ్యోతి):



సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను బీఆర్ఎస్ నాయకుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైంది. రాజేంద్ర నగర్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి.. కౌశిక్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కౌశిక్‌రెడ్డి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని రాజేంద్రనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్యేపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు- రాజేంద్రనగర్ పోలీసులు తెలిపారు. సిఎంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీంతో కౌశిక్‌రెడ్డి నివాసానికి ఆయన మద్దతుదారులు, బిఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకున్నారు. కొండాపూర్‌లోని కొల్లా లగ్జరీస్‌లో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నివాసం ఉండగా, ఆయన ఇంటిపై ఏ క్షణమైన దాడి జరిగే అవకాశం ఉందనే సమాచారంతో పోలీసులు భారీగా మోహరించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాడి చేస్తే అడ్డుకునేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని బిఆర్ఎస్ కార్యకర్తలు తెలిపారు.

# సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్ దగా

## ఇతరుల వీర్యకణాలతో స్త్రీకి గర్భం-డిఎన్ఏ టెస్టుతో బట్టబయలైన మోసం

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్,జూలై26(సమయజ్యోతి):** సికింద్రాబాద్‌లోని టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ బాగోతం బయటపడింది. భరత్ వీర్యంతో కాకుండా ఇతరుల వీర్యంతో ఓ స్త్రీకి గర్భం వచ్చేలా చేశారు. ఈ సెంటర్‌పై పోలీసులు శనివారం తనిఖీలు నిర్వహించారు. పిల్లల కోసం టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను ఓ మహిళ ఆశ్రయించారు. తన భర్త వీర్య కణాలతో సంతానం కలిగించాలని ఆమె కోరారు. వేరే వారి వీర్యకణాలతో సంతానం కలిగించారు వైద్యురాలు. అనుమానం వచ్చి డీఎన్ఏ టెస్ట్ చేయించారు దంపతులు. కడుపులో ఉన్న శిశువు డీఎన్ఏ వేరే వారిదిగా తేలడంతో ఆ దంపతులు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వచ్చిన దంపతులకు మగ బిడ్డ జన్మించింది. బిడ్డ ఎదుగుతున్న కొద్దీ అనారోగ్య సమస్యలు వచ్చాయి. కొన్ని రోజుల క్రితమే పుట్టిన బాబుకి కేన్సర్ అని తేలడంతో దంపతులు షాక్‌కి గురయ్యారు. ఈ విషయం తెలియడంతో వెంటనే మరో డాక్టర్‌ను కలిశారు దంపతులు. డీఎన్ఏ టెస్ట్ చేయించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అయితే తొమ్మిదేళ్ల క్రితం సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను సీజ్ చేశారు. అక్రమంగా అనుమతులు పొంది.. మళ్లీ నిర్వహిస్తున్నారు డాక్టర్ నమ్రత. రెండు గంటలుగా రెవెన్యూ, పోలీస్, వైద్య శాఖల ఉన్నతాధికారులు సృష్టి సెంటర్‌లో తనిఖీలు చేపట్టారు. అక్రమంగా పెద్దఎత్తున వీర్యం నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. కొంతమంది యువకులకు డబ్బు ఆశ చూపించి వీర్యం సేకరిస్తున్నారని అధికారులు గుర్తించారు. ఎవరైనా దంపతులు టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వస్తేనే.. విజయవాడ నుంచి డాక్టర్ నమ్రత వస్తున్నారు. నమ్రతను విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కి టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీసుకువచ్చి విచారణ చేస్తున్నారు. ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎంత మందికి ఇలా ట్రీ-ట్‌మెంట్ ఇచ్చారు అనేదానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# 30న నిసార్ రాకెట్ ప్రయోగం

## అమెరికాతో సంయుక్తంగా తయారీ

### క్రయోజనిక్ ఇంజన్ సాంకేతికతలో భారత్ విజయం

**బెంగలూరు,జూలై26(సమయజ్యోతి):** భారత్, అమెరికా కలిసి సంయుక్తంగా తయారు చేసిన 'ఎర్త్ ఇమేజింగ్ శాటిలైట్ అయిన సింథటిక్ ఎపర్చర్ రాడార్ శాటిలైట్ ప్రయోగానికి సిద్ధంగా ఉంది. ఇది ఒక సాంకేతిక అద్భుతం, గేమ్ ఛేంజర్‌గా మారుతుందని చెబుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు నుంచి ప్రాణాలను కాపాడేందుకు ఈ శాటిలైట్ ఉపయోగ పడుతుంది. 1.3 బిలియన్ డాలర్ల పైగా ఖర్చుతో భారత్, అమెరికాలు కలిసి ఈ శాటిలైట్‌ని రూపొందించాయి. భారత్‌లోని శ్రీహరికోట లాంచింగ్ సెంటర్ నుంచి ఈ ఉపగ్రహ ప్రయోగం జరుగుతుంది. భారతీయ రాకెట్ ద్వారా నిసార్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. ఒకప్పుడు, 90లలో అమెరికన్లు ఈ రాకెట్ అభివృద్ధిని దెబ్బతీయాలని చూశారు, ఇప్పుడు అదే రాకెట్ ద్వారా నిసార్ అంతరిక్షంలోకి ప్రవేశపెట్టబడుతుంది. జూలై 30న ఈ రాకెట్ శ్రీహరికోట నుంచి లాంచ్ చేయబడుతుంది. ఇస్రో చెబుతున్న దాని ప్రకారం.. నిసార్ ఉపగ్రహం 2392 కిలోల బరువు ఉంటుంది. 12 రోజుల వ్యవధిలో ఇది మొత్తం భూమిని అన్ని వాతావరణాలు, పగలు, రాత్రుల్ని స్కాన్ చేసి డేటా ఇస్తుంది. నిసార్ భూమి ఉపరితలంపై మార్పులను, మంచు పలకల కదలికలు, వృక్ష సంపద మార్పులు చేర్పులను గుర్తించగలదు. దీనిని జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ మార్క్ 2 రాకెట్ ఉపయోగించి ప్రయోగిస్తారు. ఇది దేశీయంగా అభివృద్ధి చేసిన క్రయోజనిక్ ఇంజన్‌తో పనిచేసే రాకెట్. 90లలో ఈ సాంకేతికత భారత్‌కు రష్యా నుంచి అందకుండా అమెరికా అడ్డుకుంది. ఎక్కువ బరువు ఉండే, ఎర్త్ సింక్రోనస్ ఆర్బిట్‌లో ఉపగ్రహాలను ప్రవేశపెట్టడానికి భారీ రాకెట్లు- అవసరం అవుతాయి. ఇది క్రయోజనిక్ టెక్నాలజీ ఉపయోగించుకుంటుంది. భారత్ సొంతగా తన క్రయోజనిక్ టెక్నాలజీని అభివృద్ధి చేసుకునేందుకు 20 ఏళ్లు కష్టపడింది. అమెరికా తిరస్కృతులు భారత్‌ని మరింత సమర్థంగా పనిచేసేలా చేసింది. ఈ టెక్నాలజీ పొందకుండా భారత్‌పై ఆంక్షలు, ఒత్తిడిని కూడా ప్రయోగించింది. భారత శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడి ఈ టెక్నాలజీని అభివృద్ధి చేశారు. ప్రస్తుతం, ఈ నిసార్ శాటిలైట్‌ని జీఎస్ఎల్వీ మార్క్ -2 రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నారు. దీనికి స్వదేశీ క్రయోజనిక్ ఇంజన్లను వాడుతున్నారు. చివరకు అమెరికా అహంకారాన్ని భారత్ సవాల్ చేసి ఈ టెక్నాలజీని సాధించింది. నిసార్ నాసా, ఇస్రోల 50:50 శాతం భాగస్వామ్యంతో తయారవుతోంది. నిసార్ ప్రాజెక్ట్ కోసం భారత్ ఏకంగా రూ. 800 కోట్లు- ఖర్చు చేసింది. ఈ శాటిలైట్ భూమి, మంచు ఉపరితలాలను ప్రతీ 12 రోజులకు రెండుసార్లు స్కాన్ చేస్తుంది. భారత్ ఎస్-బ్యాండ్ రాడార్‌ను అందించడమే కాకుండా, రాకెట్ లాంచింగ్, ప్రయోగ సేవలను కూడా అందిస్తోంది. నిసార్ నిర్మాణానికి దాదాపుగా 11 ఏళ్లు పట్టింది.

# కార్గిల్ అమరవీరులకు నివాళ్ళు అర్పించిన సామాజిక కార్యకర్త ముడుపు మౌనీష్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

కార్గిల్ విజయ్ దివస్ ను పురస్కరించుకొని ఆదిలాబాద్ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించిన సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి. ఆయన మాట్లాడుతూ భారత సైనికులు కార్గిల్ యుద్ధంలో చూపిన పోరాటం,తెగువ దేశ ప్రజలకు గర్వకారణం అన్నారు.ఆయన తోపాటు సురేందర్ రెడ్డి,ఆశన్న యాదవ్,గోవర్ధన్ రెడ్డి,అతర్వ రావ్,స్నేహిత్ రావ్ తదితరులు నివాళులు అర్పించారు.



# పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజేత అందజేసిన శ్రేణికుమార్

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా**

మండలంలోని కున్సీ గ్రామంలో శ్రీ శ్రీ విజయరాజ్ తిలక్ సూరీశ్వర్ జీ మొదటి పుణ్యతిథి సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు శ్రేణి కుమార్ తన భార్య కీర్తి శేషులు సరళ బాయి జ్ఞాపకార్థంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగు నీటి కోసం నీటి శుద్ధి పరికరం(వాటర్ ఫిల్టర్ )ను అందించారు. ప్రధానోపాధ్యాయుడు నల్లే శివరాజ్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం వారిని సన్మానించారు. ఆ తరువాత పాఠశాల ఆవరణలో ట్రస్ట్ సభ్యులు మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు భరత్ శేట్, లాల్ చంద్ జైన్, మహిపాల్ రెడ్డి అడ్వకేట్, శివరాజప్ప సౌకారి, పూజరు ప్రభు,పాఠశాల ఉపాధ్యాయులు అనిత, అశోక్, అమృత, సుప్రజ, నరేందర్, ఖాసీం అలీ, నర్సిములు, స్వీపర్ రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ మన కర్తవ్యం

## పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటిన ఉపాధ్యాయులు,విద్యార్థులు

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణపేట జిల్లా**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాల్సిన బాధ్యత అవసరం ప్రతి ఒక్కరు పై ఉందని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ ( సిజిఆర్ ) సంస్థ ప్రతినిధులు బాలాంజనేయులు, జగన్ అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా శనివారం కున్సీ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణంలో వృక్షార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ ప్రతినిధులు బాలాంజనేయులు మరియు జగన్ పాల్గొని విద్యార్థులకు మొక్కల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణం అంటే అర్థం భూమి మీరు గాలి చెట్టు జీవ జంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్నది ప్రకృతి ఇది మానవ మనుగడకు అభివృద్ధికి అత్యంత అవశ్యకం. భారతీయ మహర్షులు పర్యావరణాన్ని రెండు రకాలుగా వివరించారు ఒకటి మన చుట్టూ ఉన్న బాహ్య పర్యావరణం, రెండవది అంతర్గత పర్యావరణం ఈ రెండిటిని కూడా భగవంతుని సృష్టించాడు ఈ రెండిటి మధ్య సంబంధం ఉంది దానినే మనం అర్థం చేసుకోవాలి. పర్యావరణంలో జీవనానికి హాని కలిగించే భౌతిక రసాయనిక జీవ సంబంధమైన పదార్థాలు అవసరానికి మించిన పరిణామంలో పోగయ్యాయి దీనివల్ల ప్రతిచోట వీటి సాంద్రత పెరిగి పర్యావరణంలో అసమరతుల్యత ఏర్పడి కాలుష్యం సంభవిస్తుంది. నేడు ఈ పర్యావరణానికి నష్టం వాటిల్లుతుంది దీనికి కారణం కాలుష్యం దీనినే ఆంగ్లంలో పొల్యూషన్ అంటారు. మానవ మనుగడ కోసమే మొక్కల సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని వారికి ఉపన్యాసాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు ఖాసీం అలీ, నరేందర్, ఉష, నరసింహులు, తాయప్ప గౌడ విద్యార్థులు పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

## సెలెక్ట్ అయిన నిరుద్యోగులకు ఆఫర్ లేటర్లు అందజేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**సమయజ్యోతి న్యూస్ జూలై 26 బజార్ హత్నూర్**

స్వాతంత్ర్య భారత దేశంలో వెనుబడిన ప్రాంతం బోథ్ నియోజకవర్గ నిరుద్యోగ యువతి యువకుల బాధను చూసి వారికి ఒక ఉపాధి కల్పించాలన్న ఉద్యేశ్యంతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ శని వారం నాడు ఇచ్చొడ మండల కేంద్రంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చింది. వేల సంఖ్యలో నిరుద్యోగులు వచ్చి ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటర్వ్యూలో ప్రతిభ కనబరిచిన నిరుద్యోగులకు సంబంధిత కంపనీల ఆఫర్ లేటర్లను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ జాబ్ మేళాకు మొత్తం రిజిస్ట్రేషన్ లు 6448 మంది చేసుకొని ఇంతటి వర్షంలో సైతం 4532 మంది హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు. శని వారం జరిగిన జాబ్ మేళాలో తక్షణమే మొదటి రౌండ్లోనే సెలెక్ట్ అయిన 312 మంది నిరుద్యోగులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నియామక పత్రలను అందజేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ యువత అందరికి ఉపాధి కల్పించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిర్మల్ లో బిజెపి రెండు రోజుల శిక్షణా శిబిరాలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

నిర్మల్ జిల్లా కేంద్రంలో రెండు రోజుల బిజెపి ప్రశిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. ఏడు జిల్లాల మండలాల అధ్యక్షులకు ఈ శిబిరాన్ని నిర్వహించగా, బాల్కొండ నియోజకవర్గం మండలాల అధ్యక్షులు అంబటి నవీన్, అరే రవీందర్, బద్దం రమేష్ రెడ్డి, గడ్డం సంతోష్, మార ముత్యంరెడ్డి, తాతగారి శివానంద్ రెడ్డి, నాయకుడు గంగారెడ్డి, కనికరం మధు, బేల్దారి నవీన్ లు పాల్గొన్నారు.



# పాడి కౌశిక్ రెడ్డి పై కేసు నమోదు చేయాలి

## ఫిర్యాదు చేసిన కృష్ణ మండల కాంగ్రెస్ నాయకులు

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణపేట జిల్లా**

సీఎం రేవంత్ రెడ్డి పై, రాష్ట్ర మంత్రులపై మరియు పిసిసి అధ్యక్షునిపై శుక్రవారం సోషల్ మీడియా వేదికగా హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అనిచిత వాక్యాలు, అసత్య ఆరోపణలు చేసినందుకు అతనిపై కేసు నమోదు చేయాలని కృష్ణ మండల కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం అధ్యక్షుడు రాజప్ప గౌడ మాట్లాడుతూ సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షుడు షేక్ సర్ఫరాజ్, నాయకులు పల్లె సురేష్, సంతోష్ పాటిల్,నాగప్ప, తిమన్న, సిద్రామ్,ఈరన్న నాయక్, చెన్నప్ప,తిమన్న తదితరులు పాల్గొన్నారు.




# చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవు కార్పొరేటర్ పుష్పానగేష్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

మార్నింగ్ వాక్ విత్ అఫీషియల్స్ కార్యక్రమంలో శనివారం రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ 5 వ బ్లాక్ మని కేబుల్ వద్ద గర్బజ్ పాయింట్ వద్ద రోజురోజుకు చెత్త పెరిగి దుర్వాసనతో చుట్టుప్రక్కల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఉదయం 6:00 గంటలకు బస్తీ దర్శన్ కార్యక్రమంలో జీహెచ్ఎంసి ఎఎంఓహెచ్ విజయ్ మోహన్ ఎస్ఎస్ కేశవులు రాంకీ ఇంచార్జ్ విజయభాస్కర్ రెడ్డి జిహెచ్ఎంసి శానిటేషన్ జవాన్ పవన్ ఎస్ఆర్పి మల్లికార్జున్ రాంకీ విభాగ అధికారులు సిబ్బంది తో కలిసి ఇబ్బంది ఉన్న ప్రదేశంలో పర్యటించి వెంటనే గార్బేజ్ పాయింట్ తొలగించి చెత్త వెయ్యకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎవ్వరైనా అతిక్రమిస్తే కఠిన చర్య తప్పదని కార్పొరేటర్ పుష్పానగేష్ హెచ్చరించారు బస్తీ లో తిరిగి ఇంకా ఉన్న సమస్యలను స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ తెలుసుకున్నట్లు తెలిపారు వారితో నాగరాజు ఎర్ర దశరథ్ రామకృష్ణ చంద్రకళ శోభ సాగర్ అనిల్ బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు



# గ్రామ అభివృద్ధి కమిటీలు ప్రజాసంక్షేమార్ధమే పని చేయాలి

## న్యాయ విజ్ఞాన సదస్సులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.వి.ఎన్. భారత లక్ష్మి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**






గ్రామ అభివృద్ధి కమిటీలు ప్రజాసంక్షేమార్ధమే పని చేయాలని నిజామాబాద్ జిల్లా న్యాయసేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.వి.ఎన్. భారత లక్ష్మి, వీడీసీలకు పిలుపునిచ్చారు. బాల్కొండ నియోజకవర్గం, ఏర్గట్ల మండలం తల్లారంపూర్ గ్రామం, మోర్తాడ్ మండలం నిజామాబాదులో శనివారం జిల్లా జడ్జి, పోలీస్ కమీషనర్ సాయి చైతన్య ముందుగా ఎస్సీ మాల సంఘం, గౌడ్ సంఘాల గ్రామ అభివృద్ధి కమిటీల వల్ల బహిష్కృత బాధితులను క్షేత్రస్థాయిలో కలిసి, వారి సమస్యలను విని, బాధలను అర్థం చేసుకొని, అనంతరం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడారు.గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల వలన గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు, అతిగా బహిష్కరణలు, జరిమానాలు వంటి అంశాలు ప్రజల్లో ఎంతో దుఃఖాన్ని కలిగించే విధంగా చేస్తున్నాయని తెలిపారు. వీడీసీలు హద్దులు దాటి చర్యలు చేపడతే, చట్టం తనపని అది చేస్తూ వెళ్తుంది. చట్టం ఎవరికి చుట్టం కాదు. వీడీసీలు ప్రజలకు సహాయ సహకారాలు అందించే విధంగా ఉండాలని తెలియపర్చారు. వీడీసీలు ఇప్పటికైనా మారాలని హెచ్చరించారు జిల్లా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ వీడీసీలు గ్రామ అభివృద్ధి లక్ష్యంతో ప్రజల సంక్షేమ అర్థం కోసం మాత్రమే పనిచేయాలని సమాజ వ్యతిరేక పనులు చేపట్టితే వారిపై కఠిన చర్యలు గైకొంటామని, వారి పాస్పోర్టు రద్దు చేస్తామని, కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఏది ఏమైనా ఇక నుండి విడీసీ లపై ఎలాంటి వివాదాలైన ఫిర్యాదులు వస్తే ఊరుకునే ప్రసక్తి లేదు. అలాగే మహిళలు కూడా గ్రామాభివృద్ధి కమిటీల అధ్యక్షతను వహించి, మంచి కోసం ఉపయోగపడేలా ఉండాలని, అందరికి చట్టాల పై అవగాహన ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ కం సెక్రటరీ డి ఎల్ ఎస్ ఏ నిజామాబాద్, జ్యూడిషియల్ ఆఫీసర్ ఆర్మూర్ జి ఉదయ్ భాస్కరరావు, స్టేట్ బార్ కౌన్సిల్ నిజామాబాద్ రాజేందర్ రెడ్డి, ఏసిపి శ్రీ వెంకట్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వివేకానంద రెడ్డి, సీఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

# సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి

## : నెలవారీ సమీక్షలో సిపి సాయి చైతన్య

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**




సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని నెలవారీ సమీక్షలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఆర్మూర్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన సందర్భంగా పేర్కొన్నారు. మోర్తాడ్ పోలీస్ స్టేషన్ లో ఆయన, ఎస్సైలతో నెలవారి సమీక్ష జరిపారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని , పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి , గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి సిసిటియన్ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులను ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను ఎప్పటి కప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించు కుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతీ రోజు గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలని, కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురైతే 1930కు కాల్ చేసి లేదా యన్.సి.ఆర్.పి. https://www.cybercrime.gov.in/ పోర్టల్ లో నమోదు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృ ష్టి సారించాలని, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, సైన్ బోర్డులను ఏర్పాటు చేయించాలని సూచించారు. హైవే రోడ్లను కలుపుతూ ఉండే లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్ వేయించడం, రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలిగించేలా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లో లోపాలున్నట్లయితే నేషనల్ హైవే స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రమాదాల నివారణ కృషి చేయాలని, అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట పై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని, రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయిని ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా క్రయ విక్రయాల పైన, జూదం, పి.డి.యస్ అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రిపీటెడ్ గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఏసిపి జే. వెంకటరెడ్డి , సిఐలు సత్యనారాయణ, శ్రీధర్ రెడ్డి, పొన్నం సత్యనారాయణ, ఎస్సైలు రజనీకాంత్, రాజేశ్వర్, సుహాసిని, శ్యామరాజ్, సందీప్, అనిల్ రెడ్డి , బాల్కొండ ఎస్సై శైలేందర్ పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న ఐదుగురి అరెస్ట్

**గుడివాడ,జూలై26(సమయజ్యోతి):**

గంజాయి అమ్మకాలు నిర్వహిస్తున్న ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1.3 కేజీలు స్వాధీనం చేసుకున్నట్లు- 1 టౌన్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. శనివారం స్థానిక 1టౌన్ పోలీసు స్టేషన్‌లో సిఐ మాట్లాడుతూ కృష్ణా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గంగాధర్‌రావు ఆదేశాల మేరకు గుడివాడ సబ్-డివిజినల్ పోలీసు ఆఫీసర్ ధీరజ్ వినీల్ పర్యవేక్షణలో శుక్రవారం స్థానిక ధనియాలపేట సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ ప్రక్కన ఉన్న డొంక రోడ్డులో గంజాయి అక్రమంగా అమ్మకాలు నిర్వహిస్తున్న ఐదుగురిని అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుండి 1.3 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించామన్నారు. 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గంజాయి అక్రమ రవాణా చేసిన, అమ్మిన, తాగినా, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# భారత్ లో జీవితం గురించి ఓ అమెరికన్ మహిళ ఏమంటోందో వినండి!

**భారత్‌లో నివసిస్తున్న అమెరికన్ కంటెంట్ క్రియేటర్ క్రిస్టెన్ ఫిషర్**

**భారత్‌లో తన జీవితం ఎప్పుడూ పరిపూర్ణంగా లేదని వెల్లడి**

**అయితే, ఏ దేశం కూడా లోపాలు లేకుండా ఉండదని స్పష్టీకరణ**

భారత్‌లో నివసిస్తున్న ఓ అమెరికన్ కంటెంట్ క్రియేటర్ క్రిస్టెన్ ఫిషర్, తన అనుభవాలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. భారత్‌లో తన జీవితం ఎప్పుడూ పరిపూర్ణంగా లేదని ఆమె అంగీకరించారు. అయితే ఏ దేశం కూడా లోపాలు లేకుండా ఉండదని, ప్రతి ఒక్కరూ తాము ఎక్కడ ఉన్నా ఆనందాన్ని వెతుక్కోవాలని నొక్కి చెప్పారు.ఫిషర్ భారత్‌లోని సానుకూల అంశాలను ప్రస్తావించారు, వాటిలో భారతీయ ఆహారం, ఆతిథ్యం, స్థానిక వ్యవసాయం ఉన్నాయి. అదే సమయంలో, కాలుష్యం, రోడ్లపై చెత్త వంటి ప్రతికూల అంశాలను కూడా ఆమె హైలైట్ చేశారు.

# నింధితుడి పట్టివేత.. గంజాయి, సెల్ ఫోన్స్ స్వాధీనం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ శివారు ప్రాంతంలో శనివారం గంజాయి అమ్మడానికి ప్రయత్నిస్తున్న మందాట చందు (22) అనే యువకుడిని ఎస్సై చిందం గణేష్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద 102 గ్రాముల గంజాయితోపాటు సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు.



# బిజెపి జెండాను ఆవిష్కరణ చేసిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల కేంద్రనికి విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, మహబూబ్ నగర్ ఎంపీ డి. కె. అరుణమ్మకు బిజెపి శ్రేణులు పాత బస్ స్టాండ్ నుండి భాజా, భజంత్రులు బాణాలు కాలుస్తూ కాగడాలతో ర్యాలీ గా చేపట్టి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుని ఎంపీ ని బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం బిజెపి జెండాను ఆవిష్కరణ చేశారు. కార్గిల్ పోరాటంలో వీరమరణం పొందిన సైనికులకు నివాళులర్పించారు.సైన్యంలో విధులు నిర్వహిస్తున్న దేశ సైనికుడు నంగి నర్సింహా ను సన్మానించారు. వివిధ పార్టీల నుండి ఎన్. రాంచందర్ రావు సమక్షంలో బిజెపి పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి, బి కొండయ్య, బిజెపి మండలాధ్యక్షురాలు డాక్టర్ మంగ లావణ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మంత్రి సుధీర్ కుమార్,మాజీ ఎంపీటీసీ మెర్వ రాజు, మాజీ అధ్యక్షుడు క్యామ భాస్కర్, నరాల నారాయణ, ఎం. అశోక్ కుమార్, దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, మంగలి వినోద్, భీమ్ సేన్,జి. శ్రీనివాసులు, చేనేత సహకార సంఘం అధ్యక్షులు మహంకాళి చంద్రమోహన్, మల్లారెడ్డి, కుర్వ హరీష్, మెర్వ అనిల్, సాంబారి సత్యం, కొంగరి కృష్ణమూర్తి, ప్రశాంత్, సాయి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# టీచర్లపై బోధనేతర బాధ్యతలు

## పనికిరాని కార్యక్రమాలతో నెత్తిన భారం

### యూటిఎఫ్ ఆధ్వర్యంలో టీచర్ల నిరసన

**చిత్తూరు,జూలై26(సమయజ్యోతి):**

రెండు నెలలుగా నిర్లక్ష్యానికి గురవుతున్న క్యాడర్ స్ట్రెంత్ సమస్య వెంటనే పరిష్కరించి జీతాలు చెల్లించాలని చిత్తూరు డీఈఓ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ నిరసన తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటి నుండి ఉపాధ్యాయులు బోధనకంటే బోధనేతర పనులకే ఎక్కువ సమయం కేటాయించవలసి వస్తున్నదన్నారు. ముఖ్యంగా యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం, శిక్షణా తరగతులు పేరుతో అనేక కార్యక్రమాలు ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసాయని తెలిపారు. ఇవి కాకుండా ప్రతీరోజూ ఏదో ఒక సమాచారం విద్యాశాఖ అత్యవసరమంటూ యాప్లలో అప్లోడ్ చేయమంటున్నదని తెలిపారు. విద్యా కిట్లు పంపిణీ అప్లోడ్ చేయాలంటూ చేసిన ఒత్తిడి, ఇవికాక ఉపాధ్యాయులకు ఏ మాత్రం సంబంధంలేని 'పి 4' వంటి విషయాలు కూడా ఉపాధ్యాయులపై మోపుతున్నారని పేర్కొన్నారు. యాప్‌ల భారం తగ్గిస్తామని చెబుతూనే ఒకే యాప్లో అనేక సమాచారాలు పెట్టమంటున్నారన్నారు. క్రిందిస్థాయి అధికారుల ఒత్తిడి తట్టుకోలేకున్నారని పేర్కొన్నారు.బదిలీలు గడచి నెలరోజులు గడవినా ఇప్పటికీ వేలాదిమంది ఉపాధ్యాయులు రిలీవింగ్కు నోచుకోలేదని అన్నారు. వేలాది పాఠశాలలు సింగిల్ టీ-చర్ స్కూల్సుగానే పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. పేరుకు 5గురు టీచర్లు ఇచ్చినా పలు పాఠశాలల్లో ఇద్దరే పనిచేస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులపై బోధనా భారం ఎక్కువగా ఉందని, మరోవైపు ఉపాధ్యాయులు సెలవులు వినియోగించుకునే స్వేచ్ఛ లేకుండా ఆంక్షలు విధిస్తున్నారని ఆగ్రహించారు. ఆప్షనల్ సెలవులు, లోకల్ సెలవులు వినియోగించుకోవడంపై ఉన్నత అధికారుల ఆంక్షలు ఉపాధ్యాయుల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రతీ పని అర్జంటుగా గంటల్లో పూర్తి చేయాలనే అధికారులు, దాదాపు 25 వేలమంది ఉపాధ్యా యులు 2 నెలలుగా జీతాలు లేకున్నా పట్టించుకోవడంపై ఉపాధ్యాయుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. బదిలీలు గడచి 45 రోజులు కావస్తున్నా బదిలీ ఉత్తర్వులలో చేసిన మార్పులపై ఇంతవరకు ఆర్థికశాఖ అనుమతి పొందకపోవడం, కేడర్ స్ట్రెం÷-రత్, పొజిషన్ ఐడిల సమస్య పరిష్కారం కాకపోవడం, ఉపాధ్యాయుల పట్ల విద్యాశాఖ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని భావన సర్వత్ర నెలకొని ఉందన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా విద్యాశాఖ కార్యాలయాల ఎదుట నిరసన చేపట్టమని తెలిపారు. కాబట్టి తమ ఆందోళన గమనించి బోధనేతర కార్యక్రమాల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని, ఉపాధ్యాయులకు 2 నెలలుగా చెల్లించవలసిన జీతాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ, జిల్లా అధ్యక్షి, ప్రధాన కార్యదర్సులు ఎం. సోమశేఖర్ నాయుడు, ఎన్. మణిగండన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళనకరంగా ఎపి ఆర్థిక పరిస్థితి

## కాగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఎక్స్‌లో పోస్ట్

**అమరావతి,జులై 26(సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై మాజీ సీఎం వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాయాలు లేకపోగా, శరవేగంగా అప్పులు పెరగటంపై జగన్ ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా కాగ్ నివేదికను తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం మరింత అప్పుల్లో కూరుకుపోయింది.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోనే రాష్ట్రంపై తీవ్రమైన ఆర్థిక ఒత్తిడి ఏర్పడింది.. ఈ విషయాన్ని కాగ్ తన నివేదికలోనే స్పష్టం చేసింది.. రాష్ట్రంలో ఆర్థిక స్థిరత్వం, నిర్వహణ సరిగా లేనేలేదు.. రాష్ట్ర విభజనతో మొదలైన సమస్య మరింత తీవ్రరూపం దాల్చింది అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఇక, దీనికి తోడు రాష్ట్రంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయింది అని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్. ఖజానాకు రావాల్సిన ఆదాయం రాకుండా పోతోంది.. పన్ను ఆదాయం, పన్నేతర ఆదాయాలు పేలవంగా ఉన్నాయి.. కొన్ని శాఖల్లోనైతే అత్యంత అధ్వాన్నమైన వృద్ధిరేటు- కనిపించింది.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఏ÷ు ఆదాయాలు, అమ్మకపు పన్ను ఆదాయాలు గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో రాష్ట్ర సొంత ఆదాయాలు కేవలం 3.47 శాతం మాత్రమే పెరిగాయి.. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ఆదాయాలతో సహా మొత్తం ఆదాయాలు 6.14శాతం మాత్రమే పెరిగింది.. అప్పులు మాత్రం ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఏకంగా 15.61శాం వేగంతో పెరిగాయని వైఎస్ జగన్ తెలిపారు.

# మహిళల స్వావలంబన లక్ష్యంగా కృషి

## ఆర్థికంగా వారిని బోపేతం చేసేందుకు చర్యలు

## తృప్తి క్యాంటీన్‌ను ప్రారంభంలో ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్

**విజయవాడ,జూలై26(సమయజ్యోతి):**

రాష్ట్రంలోని పేద మహిళల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచి, స్వావలంబన సాధించే దిశగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ తెలిపారు. శనివారం వన్ టౌన్ పంజా సెంటర్ లో తృప్తి క్యాంటీన్ ను పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ర హెచ్‌ఎమ్ లతో కలిసి లాంఛనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించేందుకు తృప్తి క్యాంటీన్లను ప్రారంభించిందన్నారు. మెప్మా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 750 క్యాంటీ-న్లను ప్రారంభించనున్నా మన్నారు. ఇప్పటికే నెల్లూరులో తృప్తి క్యాంటీ-న్లను ఏర్పాటు- చేస్తే అది దిగ్విజయంగా రోజుకు రూ. 10,000-15,000 వరకు ఆదాయం డ్వాక్రా మహిళలకు వస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 30 వేల మంది మెప్మా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు మాకు లక్ష్యాన్ని ఇచ్చారని అందులో భాగంగా పట్టణ ప్రాంతాల్లో ఉన్న డ్వాక్రా మహిళలకు తృప్తి క్యాంటీ-న్ల నిర్వహణ బాధ్యతను అందిస్తున్నామన్నారు. నెల్లూరులో తొలి క్యాంటీ-న్‌ను మంత్రి నారాయణ ప్రారంభించారు. తక్కువ ధరలకే ప్రజలకు భోజనం అందించడంతో పాటు- మహిళలకు ఉపాధి కల్పించడమే ఈ క్యాంటీ-న్ల ముఖ్య ఉద్దేశమన్నారు. పట్టణ ప్రాంతాల్లో 28 లక్షల డ్వాక్రా మహిళా సంఘాలు ఉన్నాయని వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా చేయూతను అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళల రూ. 10 లక్షలు కంటే ఎక్కువ ఆదాయం వచ్చేలా చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేస్తూ, డ్వాక్రా మహిళల జీవనోపాధులు పెంచేలా కృషి చేస్తున్నామన్నారు. నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను తక్కువ ధరలకే ప్రజలకు ఆహారం అందించే లక్ష్యంతో తృప్తి క్యాంటీ-న్లు ప్రారంభించామన్నారు. నగరంలో మరికొన్ని చోట్ల కూడా అన్న క్యాంటీ-న్ల మాదిరిగా తృప్తి క్యాంటీ-న్లను ఏర్పాటు- చేసి డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పిస్తామన్నారు. జీఎస్టీ తో కలుపుకుని ప్రాజెక్ట్ వ్యయం రూ. 14,51,400 అవుతుందన్నారు. ఇందులో 75శాతం డ్వాక్రా మహిళలు, 25శాతం సారాస్ ఏజెన్సీ లోన్ ద్వారా సమకూర్చుతారన్నారు. ఆదాయం కూడా అదేవిధంగా పొందుతారన్నారు. నలుగురు మహిళా సభ్యులను ఒక యూనిట్‌గా ఏర్పాటు- చేసి క్యాంటీన్లను అప్పగిస్తారన్నారు.

# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

## హాజరైన లోకేశ్ పలువురు టిడిపి నేతలు

**పనాజి,జూలై24(సమయజ్యోతి):**

గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి మంత్రులు నారా లోకేష్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు- పలువురు టిడిపి ఎంపీలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో అశోక్ గజపతి రాజు తన కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం ఉదయమే గోవాకు చేరుకున్నారు. ఆయన వెంట కుమార్తె స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, భార్య సునీలాగజపతి, ఇతర కుటుంబ సభ్యులు వెళ్లారు. అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి జిల్లాలో ఉన్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో గోవాకు తరలి వెళ్లారు. గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారంలో పాల్గొనేందుఉ టిడిపి శ్రేణులు కూడా హాజరయ్యారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రివర్గ సభ్యులు, ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు, నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణస్వీకారం అనంతరం అశోక్ గజపతిరాజును గోవా అధికారులు పరిచయం చేసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ స్వయంగా పరిచయం చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్.. గజపతిరాజుకు బొకే ఇచ్చి.. శాలువా కప్పి సన్మానించారు.



# రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి

## 6 వేల కోట్లతో ప్రధాని మోడీ దృష్టికి ప్రతిపాదనలు-ఎంపీ వల్లభనేని బాలసౌరి బాలశౌరి వెల్లడి

**మచిలీపట్నం,జూలై26(సమయజ్యోతి):**

బందరు పార్లమెంటు పరిధిలో రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ఢిల్లీ స్థాయిలో కృషి చేస్తున్నామని ఎంపీ వల్లభనేని బాలసౌరి అన్నారు. ప్రజల త్రాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి 6 వేల కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలను ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ వెల్లడించారు. మండలంలోని అంగులూరు గ్రామంలో ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.32 లక్షల ఎన్ హెచ్ పి సి సంస్థ సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన మల్టీపర్పస్ కమ్యూనిటీ- హాల్ ను ఎమ్మెల్యే రాముతో కలిసి, ఎంపీ బాలసౌరి ప్రారంభించారు. పర్యటనలో భాగంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ బాలసౌరి మీడియాతో మాట్లాడారు.. పార్లమెంటు- పరిధిలోని రోడ్లు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దఅష్టి పెట్టినట్లు- తెలిపారు. ముఖ్యంగా కృష్ణానదికి ఆనుకొని ఉన్న ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రజాప్రతినిధులందరం ఉమ్మడిగా కఅషి చేస్తున్నామన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా రూరల్ డెవలప్మెంట్ శాఖ ఆధ్వర్యంలో 6వేల కోట్లతో వాటర్ ప్రాజెక్టు నిర్మాణానికి అంచనాల రూపొందించామని, ఈ ప్రాజెక్టును ప్రధాని మోడీ దఅష్టికి తీసుకెళ్లగా ఆయన కూడా సానుకూలంగా స్పందించినట్లు- ఎంపీ బాలసౌరి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం, కేంద్ర సంస్థల సహకారంతో ఈ మెగా ప్రాజెక్టు కార్యరూపం దాల్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. మచిలీపట్నం పార్లమెంటు- పరిధిలోని రోడ్ల సమస్యలను సీఎం చంద్రబాబు,డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు- పేర్కొన్నారు. రాబోవు రెండేళ్లలో అన్ని రహదారులతో పాటు-గా, రైతులకు ఉపయోగపడేలా డొంక రోడ్లను కూడా అభివఅద్ధి చేసేందుకు ప్రతిపాదనల రూపొందించినట్లు- ఆయన చెప్పారు. ప్రజల విజ్ఞప్తుల మేరకు రైల్వే సమస్యలపై త్వరలో అధికారులతో సమావేశం నిర్వహించి... పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కొన్ని కారణాలతో ఆగిన మచిలీపట్నం తిరుపతి - ట్రైన్ త్వరలో తిరిగి ప్రారంభం అవుతుందని ఎంపీ బాలసౌరి వెల్లడించారు. 18 కోట్ల నిధులతో గుడివాడ మెయిన్ రోడ్డు అభివఅద్ధి పనులు త్వరలో ప్రారంభం అవుతాయని, బైపాస్ రోడ్డు సమస్యను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దఅష్టికి తీసుకెళ్లానని ఆ సమస్యను కూడా పరిష్కరిస్తానన్నారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ సోదరుడు ఎంపీ బాలసౌరి సహకారంతో రానున్న రోజుల్లో గుడివాడ నియోజకవర్గంలో దశాబ్దాలుగా అపరిస్కఅతంగా ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటు-న్నట్లు- పేర్కొన్నారు. గుడివాడ అభివఅద్ధికి సహకరిస్తున్న ఎంపీ బాలసౌరికు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు. రాబోవు రోజుల్లో గుడివాడ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము తెలిపారు. గ్రామ పర్యటనలో పాల్గన్న ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము వెంట పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు పాల్గొనగా.... వీధి వీధినా ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా గ్రామంలోని స్వర్గీయ భారతరత్న అంబేద్కర్, స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాలకు నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి నాయకులు సాయన పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.



# డిజిపి ముందు పలువురు మావోల లొంగుబాటు

**విజయవాడ,జూలై24(సమయజ్యోతి):**

పలువురు మావోయిస్టులు శనివారం ఉదయం ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఎదుట లొంగిపోయారు. వారి వివరాలను డీజీపీ మీడియాకు వివరించారు. లొంగిపోయిన వారిలో రామకృష్ణ, అరుణ ఉన్నారని పేర్కొన్నారు. ఏవోబీ పరిధిలో భారీ డంప్‌ను స్వాధీనం చేసుకున్నట్టు- డీజీపీ తెలిపారు. ఏకే 47, హ్యాండ్ గ్రనేడ్లు, ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్న వాటిలో ఉన్నాయన్నారు. మావోయిస్టుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం అందుకుని జాయింట్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రానికి చెందిన దాదాపు 21 మంది ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టు సభ్యులుగా పనిచేస్తున్నారని చెప్పారు. మావోయిస్టులంతా జనజీవన స్రవంతిలోకి వచ్చి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

# కర్నూలు జిజిహెచ్‌లో విశ్రాంతి భవనం

## రూ.14.15 కోట్లతో నిర్మించనున్న పవర్ గ్రిడ్ కార్పోరేషన్

**కర్నూలు,జూలై26(సమయజ్యోతి):**

కర్నూలు సర్వజనాసుపత్రిలో ప్రతిరోజూ అధిక స్థాయిలో చికిత్సల కోసం ఇన్‌పేషెంట్లుగా చేరే రోగుల సహాయకుల అవసరాల నిమిత్తం రూ.14.15 కోట్ల ఖర్చుతో అన్ని సౌకర్యాలతో కూడిన విశ్రాంతి భవనాన్ని నిర్మించనున్నారు. ఈ వ్యయం మొత్తాన్ని భరించడానికి సికింద్రాబాద్ కేంద్రంగా పనిచేసే పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ముందుకొచ్చింది. ఈ మేరకు వచ్చిన ప్రతిపాదనను సమగ్ర పరిశీలనానంతరం వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదించారు. ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలుపుతూ...రోగులకు వసతి కేటాయించడానికి తగు ప్రాధాన్యతలు, లాభాపేక్ష లేకుండా రుసుం నిర్ణయం, వసతి కాలపరిమితి, ఈ సౌకర్యాన్ని దుర్వినియోగం కాకుండా నివారించడం, రుసుం వసూలు మరియు జమ చేయడం, నిర్వహణ సంస్థ ఎంపికలకు సంబంధించి స్పష్టమైన విధి విధానాలను రూపొందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. కర్నూలు సర్వజనాసుపత్రిలో ఇన్‌పేషెంట్ల కోసం 1700 పడకలున్నాయి. ఇందులో 150 క్యాన్సర్ పేషెంట్ల కోసం కేటాయించారు. సగటు-న ప్రతి రోజూ 90 శాతానికి పైగా రోగులతో నిండుతున్నాయని, ఈ నేపథ్యంలో రోగుల సహాయకుల అవసరాల కోసం అన్ని వసతులతో కూడిన విశ్రాంతి భవనం అవసరముందని సర్వజనాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు తాము పంపిన ప్రతిపాదనను శీఘ్రమే ఆమోదించినందుకు మంత్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి

## వైకాపా హయాంలో భయంతో బతికారు

## మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,జూలై26(సమయజ్యోతి):**

రాష్ట్రంలో జరుగుతున్న సుపరిపాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ప్రజలు కూటమి పాలన పట్ల ఆనందంగా ఉన్నారని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే ప్రభుత్వం వచ్చిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వైకాపా హయాంలో ప్రజలు బాగా విసిగిపోయారని, ఏదైనా సమస్య చెప్పుకోవాలంటే భయపడే పరిస్థితి ఉండేదని తెలిపారు. మరోసారి వైకాపాకు అధికారం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా లేరని చెప్పారు. పెనమలూరు నియోజకవర్గంలోని కంకిపాడులో శనివారం ఆయన పర్యటించారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల స్పందన ఎలా ఉందని ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమించి, నిధులు సమకూర్చి రాష్ట్రాన్ని అభివృద్ధివైపు తీసుకెళ్తున్నారన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులను రహదారుల అభివృద్ధికి వినియోగించినట్లు- పేర్కొన్నారు. సుమారు 90 శాతం రహదారులను పూర్తి చేసినట్లు- వెల్లడించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి నాయకులు, కార్యకర్తలు ఇప్పటినుంచే సన్నద్ధం కావాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను విస్తృతస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు కొండ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# మైనర్ బాలిక హత్య కేసు

## ముమ్మరంగా దర్యాప్తు :డిఐజి కోయ ప్రవీణ్

**కడప,జూలై24(సమయజ్యోతి):**

మైనర్ బాలిక హత్య కేసు విచారణ కొనసాగుతుందని డిఐజి కోయ ప్రవీణ్ తెలిపారు. శనివారం కడపలో ఆయన మీడియాతో మాట్లాడారు. సెల్ టవర్ ఆధారంగా 350 మందిని గుర్తించామని తెలిపారు. అదే రోజు పక్కనే ఉన్న గ్రామంలో ఒక జాతర జరిగిందని చెప్పారు. రెండు సెల్ టవర్లు ఒకే ప్రాంతంలో ఉండడంతో ఆ ప్రాంతంలో ఉన్న 300 మందిని విచారించామని పేర్కొన్నారు. మిగిలిన 50 మందిని విచారించాల్సి ఉందన్నారు. దర్యాప్తులో వేగం పెంచుతామని తెలిపారు. పది రోజులుగా 10 మంది అధికారులు అదే కేసుపై సీరియస్‌గా దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. గండికోట ప్రాంతంలో మైనర్ పిల్లలకు గదులు ఇవ్వకుండా స్ట్రిక్ట్‌గా చెప్పామని పేర్కొన్నారు. టూరిస్ట్ ఔట్ పోస్ట్‌లో తనిఖీలు ప్రతిరోజు ఉంటాయని తెలిపారు. మైనర్లు ఒంటరిగా గండికోట ప్రాంతానికి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. కుటు-ంబ సభ్యుల పాత్ర ఏమైనా ఉందా అనే కోణంలో విచారణ సాగుతుందన్నారు. మైనర్ బాలిక కేస్ దర్యాప్తు దశలో ఏమీ చెప్పలేమని తెలిపారు.

# భూ ఉపరితలంలో జార్ఖండ్ వద్ద వాయుగుండం

## ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాలకు భారీ వర్ష సూచన

**అమరావతి,జూలై26(సమయజ్యోతి):**

ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే సూచన ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగ్లాదేశ్- పశ్చిమ బెంగాల్ తీరాల మధ్యన ఏర్పడిన వాయుగుండం భూ ఉపరితలంలోకి ప్రవేశించింది. ఇది ప్రస్తుతం ఝార్ఖండ్ ప్రాంతంపై కేంద్రీకృత మయ్యింది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం .... ఈ వాయుగుండం మరికొద్ది గంటలపాటు- ఉత్తర భారతదేశంపై కొనసాగుతూ బలహీనపడే అవకాశం ఉందని తెలిపింది. ఇక, ఈ వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లోని పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. మరి కొన్ని జిల్లాల్లో ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీ చేసింది. అయితే, గంటకు 50 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావం కారణంగా పోర్ట్ అధికారులు 3 వ నెంబర్ ప్రమాద హెచ్చరికలను కొనసాగిస్తున్నారు. తీర ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు, వచ్చే వారం బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. దీని వల్ల రానున్న వారం కూడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు అధికారుల సూచనలను పాటించాలి, తీరప్రాంతాల వారు అలర్టుగా ఉండాలని ఐఎండీ తెలిపింది.

# శ్రీవారిని దర్శించుకున్న హోంమంత్రి అనిత

**తిరుమల,జూలై26(సమయజ్యోతి):**

తిరుమల వేంకటేశ్వరుడిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో ఎపి హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత , సినీనటి నిరోషా, ఆస్ట్రేలియా కౌన్సిల్ జనరల్ శిలాయ్ జాకి, ప్రభుత్వ విప్ శ్రీధర్‌లు కుటు-ంబ సభ్యులతో కలసి స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి శ్రీవారి శేష వస్త్రంతో సత్కరించారు.



# లిక్కర్ కేసులో అవినీతిపరులకు శిక్ష తప్పదు

## మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**అంబేడ్కర్ కోనసీమ,జూలై26(సమయజ్యోతి):**

ప్రజాస్వామ్యంలో తప్పు చేసిన వారెవరైనా శిక్ష తప్పదని ఏపీ రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. తప్పుచేసి తప్పించుకుందామంటే కుదరదని అన్నారు. గత పాలకులు మద్యంలో రూ.4 వేల కోట్లు- అవినీతి చేసి జైలుపాలయ్యారని ఎద్దేవా చేశారు. మద్యం కేసులో నిజాలు బయటకు వస్తున్నాయని, వైకాపా నేతల బండారం బయటపడుతోందన్నారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం గోపాలపురంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఆయా గ్రామాల్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైకాపా హయాంలో తెదేపా నాయకులు, కార్యకర్తలపై పెట్టిన కేసులపై విచారణ జరిపించి న్యాయం చేస్తామన్నారు.

# 37 బంతుల్లో సెంచరీ.. టిమ్ డేవిడ్ సునామీ



ఆస్ట్రేలియా, విండీస్ మధ్య జరుగుతున్న %ు%20 సిరీస్‌లో మూడో మ్యాచ్‌లో అద్భుతవిజయం సాధించింది ఆసీస్. టిమ డేవిడ్ రికార్డుస్థాయిలో కొట్టిన సెంచరీ ఇన్నింగ్స్‌కే హైలైట్. 37 బంతుల్లోనే సెంచరీ చేసిన సెయింట్ కిట్స్‌లో మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో విజయాన్ని అందించాడు. కేవలం 37 బంతుల్లోనే 11 సిక్సర్లు బాది తన తొలి టీ20 సెంచరీని నమోదు చేశాడు డేవిడ్. వెస్టిండీస్ 4 వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసినప్పటికీ ఆస్ట్రేలియా ఇంకా 23 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 3-0 ఆధిక్యాన్ని సంపాదించింది.పవర్‌ప్లేలో మూడు వికెట్లు కోల్పోయిన తర్వాత ఒత్తిడిలో ఉన్న ఆసిస్‌కు టిమ్ డేవిండ్ అండగా నిలబడ్డాడు. 5వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి సునామీ సృష్టించ్చా. డేవిడ్ - ఓవెన్ (16 బంతుల్లో 36 పరుగులు) ఐదో వికెట్‌కు 128 పరుగులు జోడించి 17వ ఓవర్‌లోనే లక్ష్యాన్ని చేరుకుంది. డేవిడ్ సెంచరీ విండీస్ కెప్టెన్ షాయ్ హెూప్ తొలి %ు%20 అంతర్జాతీయ సెంచరీని కమ్మేసింది. క్రిస్ గేల్ తర్వాత మూడు ఫార్మాట్లలో సెంచరీ చేసిన రెండో ఆటగాడు అయ్యాడు. జోష్ ఇంగ్లిస్ (43 బంతులు) ఆస్ట్రేలియా తరపున గతంలో చేసిన వేగవంతమైన %ు%20 సెంచరీని ఆరు బంతుల తేడాతో బద్దలు కొట్టాడు డేవిడ్. రొమారియో షెపర్డ్ (2-39) బౌలింగ్‌లో బంతిని ఫైన్ లెగ్ వద్ద ఫ్లిక్‌చేసి తొలి సెంచరీ చేశాడు. డేవిడ్ స్పిన్నర్ గుడాకేష్ మోతీ వేసిన ఓ ఓవర్‌లో 28 పరుగులు రాబట్టాడు. అందులో నాలుగు సిక్స్‌లు కొట్టాడు. అక్కడి నుంచి పూనకం వచ్చినట్టు ఆడాడు. అకేల్ జెరోమ్ హెూసేన్‌ను మిడ్‌వికెట్‌పై కొట్టిన భారీ సిక్స్ ఇన్నింగ్స్‌కే హైలైట్. ముందు బ్యాటింగ్ చేసిన విండీస్ జట్టు కెప్టెన్ హెూప్ కూడా ఈ మ్యాచ్‌లో సెంచరీ చేశాడు. కానీ డేవిడ్ సెంచరీతో అది పక్కకుపోయింది.57 బంతుల్లో 102 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మూడు ఫార్మాట్లలో సెంచరీలు చేసిన ఐదుగురు బ్యాట్స్‌మెన్‌లను ఆస్ట్రేలియా కలిగి ఉంది - షేన్ వాట్సన్, గ్లెన్ మాక్స్‌వెల్, డేవిడ్ వార్నర్, జోష్ ఇంగ్లిస్, బెత్ మూనీ ఈ ఘనత సాధించారు. ఈ సిరీస్‌లో హెూప్, బ్రాండన్ కింగ్ వరుసగా రెండో అర్ధ సెంచరీలు నమోదు చేశారు. విండీస్ కెప్టెన్ 26 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. తర్వాత దాన్ని సెంచరగా మలుచుకున్నాడు. పది ఓవర్లకు వికెట్లు ఏమీ నష్టపోకుండా 106 పరుగులు చేసింది. మిచ్ ఓవెన్ (1-23) 125 పరుగుల వద్ద ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని విడదీశాడు. సెంచరీ దిశగా దూసుకెళ్తున్న కింగ్ ఏడో సిక్స్ కొట్టడానికి ప్రయత్నించి అబాట్ చిక్కాడు. మరోవైపు హెూప్ మాత్రం ధాటిగా ఆడాడు. ఆడమ్ జంపా వేసిన ఓవర్‌లో రెండు సిక్సర్లు బాది 19 పరుగులు రాబట్టాడు. 19వ ఓవర్‌లో బెన్ ద్వార్షుయిస్ బౌలింగ్‌లో హెూప్ సింగిల్ తీసి తొలి %ు%20 అంతర్జాతీయ సెంచరీని పూర్తి చేశాడు. కానీ నాథన్ ఎల్లిస్ (1-37) తన చివరి రెండు ఓవర్లలో 16 పరుగులు మాత్రమే ఇచ్చాడు. అంతే కాకుండా రోవ్‌మన్ పావెల్ వికెట్‌ను కూడా తీసుకున్నాడు. దీంతో వెస్టిండీస్‌ను ఆస్ట్రేలియా ఆఖరి ఓవర్లలలో కట్టడి చేయగిగలిగింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా జట్టులో మాక్స్వెల్ వరుసగా రెండో మ్యాచ్ కు ఓపెనర్ గా వచ్చాడు. తొలి ఓవర్‌లోనే అరంగేట్ర ఆటగాడు జెడియా బ్లేడ్స్ వేసిన బౌలింగ్‌లో 16 పరుగులు రాబట్టారు. మొదట్లో బాగానే ఆడిన తర్వాత ఆసీస్ బ్యాటింగ్ లయతప్పింది. దీంతో వారు పీకల్లోతు కష్టాల్లో పడ్డారు. అప్పుడు ఐదో బ్యాట్స్‌మెన్‌గా బరిలోకి దిగాడు డేవిడ్. మొదట్లో నెమ్మదిగా ఆడుతూ గేర్ మార్చాడు. మొదటి పిఫ్టీని కేవలం 16 బంతుల్లో చేసిన డేవిడ్, తర్వాత మరో 20 బంతుల్లో మిగతా 50 కొట్టేసి ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డులు బ్రేక్ చేశాడు.

# ఆసియా కప్ టోర్నీ షెడ్యూల్ వచ్చేసింది

## సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం



ఆసియాలోని క్రికెట్ టీమ్స్ ప్రతిష్టాత్మకంగా తీసుకునే ఆసియా కప్ 2025 తేదీలు ఎట్టకేలకు ఖరారయ్యాయి. ఈ టోర్నీని సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభించేందుకు ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్ణయించింది. సెప్టెంబరు 9 నుంచి ప్రారంభమై సెప్టెంబర్ 28తో ముగించేందుకు ప్రణాళికలు చేస్తున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) వేదికగా ఈ టోర్నమెంట్ జరుగుతుందని నిర్వాహకులు వెల్లడించారు. దుబాయ్, అబుదాబి నగరాల్లో ఆటగాళ్లకు ఆతిథ్యం ఇవ్వనున్నారు. అయితే ఈ సారి ఆసియా కప్ నిర్వహణ బాధ్యత భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)దే అయినప్పటికీ తటస్థ వేదికల్లో నిర్వహించేందుకు బీసీసీఐ అంగీకారం తెలిపింది. పాకిస్థాన్ దేశంలో రాజకీయంగా, వీసాల పరంగా కొన్ని ఆంక్షలున్న నేపథ్యంలో ఈ టోర్నీని యూఏఈలో నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు. ఆసియా కప్ టోర్నీలో మొత్తం 8 దేశాల జట్లు పాల్గొంటాయి. వాటిలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘానిస్థాన్, యూఏఈ, హాంకాంగ్, ఓమన్ జట్లు ఈ టోర్నీలో తలపడనున్నాయి. ఇందులోని మ్యాచ్‌లన్నీ టీ-20 ఫార్మాట్‌లో జరుగుతాయి. భారత్‌కు చిరకాల ప్రత్యర్థి అయిన పాకిస్థాన్ ఒకే గ్రూపులో ఉండే అవకాశం ఉంది. ఒకవేళ ఒకే గ్రూప్‌లో ఉంటే లీగ్ దశలో ఒక మ్యాచ్.. సూపర్-4లో మరోసారి ఇరుజట్లు తలపడే అవకాశం ఉంది. మరోవైపు ఇరు జట్లు ఫైనల్‌కు అర్హత సాధించవచ్చు.

# షార్ట్ బాల్స్ ఆడలేకపోతే టెన్నిస్, గోల్ఫ్ ఆడండి

## రిషభ్ పంత్ గాయంపై గవాస్కర్ ఫైర్!



కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్‌పై టీమిండియా దిగ్గజం సునీల్ గవాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. షార్ట్ పిచ్ బాల్స్ ఆడటం చేతగాని వాళ్ల కోసం ఈ రూల్ తీసుకొచ్చారని మండిపడ్డారు. ఈ రూల్‌కు బదులు ఇంజ్యూరీ రీప్లేస్‌మెంట్‌కు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ షాట్ ఆడే ప్రయత్నంలో బంతి అతని కుడి కాలి పాదానికి బలంగా తాకింది. దాంతో కాలి చివరి వేలికి ఫ్రాక్చర్ అయ్యింది. తీవ్ర గాయమైనా రిషభ్ పంత్ జట్టు కోసం బ్యాటింగ్ కొనసాగించి హాఫ్ సెంచరీ సాధించాడు. బై రన్నర్ రూల్‌ను ఐసీసీ ఎత్తేయడంతో కుంటుతూనే బ్యాటింగ్ చేశాడు. పంత్ బాధను చూసిన గవాస్కర్.. ఐసీసీ రూల్స్‌పై అసహనం వ్యక్తం చేశారు. రిషభ్ పంత్ తరహాలో స్పష్టమైన గాయం ఉందని తెలిసినప్పుడు లైక్ ఫర్ లైక్ సబ్‌స్టిట్యూట్‌ను అనుమతించాలని లిటిల్ మాస్టర్ డిమాండ్ చేశారు. వికెట్ కీపర్‌కు వికెట్ కీపర్, ఆల్‌రౌండర్‌కు ఆల్‌రౌండర్, బౌలర్‌కు బౌలర్, బ్యాటర్‌కు బ్యాటర్‌ను అనుమతించేలా రూల్స్ తీసుకురావాలని కోరారు. ఈ క్రమంలోనే కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్‌ను తప్పుబట్టారు.'షార్ట్ పిచ్ బాల్స్ ఆడలేకపోతే క్రికెట్ ఆడొద్దు. ఏ టెన్నిసో, గోల్ఫో ఆడుకోవాలి. అక్కడ గాయపడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. షార్ట్ బాల్స్ ఆడలేక గాయపడే వారికి కంకషన్ సబ్‌స్టిట్యూట్ కింద మరో ఆటగాడిని రిప్లేస్ చేయడం సరికాదు. రిషభ్ పంత్‌లా స్పష్టమైన శరీర గాయాలైనప్పుడు రీప్లేస్‌మెంట్ ఆటగాడిని అనుమతించాలి.'అని సోనీ స్పోర్ట్స్ షోలో గవాస్కర్ అన్నారు. ఇప్పటికే ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఇంజ్యూరీ రిప్లేస్‌మెంట్‌కు అవకాశం ఇచ్చేలా రూల్స్ మార్చాలని ఐసీసీని కోరాడు.ఆస్ట్రేలియా దివంగత క్రికెటర్ ఫిలిప్ హ్యూస్ మరణం నేపథ్యంలో ఐసీసీ కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్ తీసుకొచ్చింది. తలకు గాయమైనప్పుడు ఫిజియోలు వచ్చి ఆటగాళ్లను చెక్ చేసేలా కండిషన్ పెట్టింది. కంకషన్ సబ్‌గా ఆడిన తొలి ఆటగాడిగా ఆస్ట్రేలియా క్రికెటర్ మార్నస్ లబుషేన్ నిలిచాడు. 2019లో యాషెస్ సిరీస్‌లో జోఫ్రా ఆర్చర్ వేసిన బంతి స్టీవ్ స్మిత్ తలకు తగిలింది. అతని స్థానంలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా మార్నస్ లబుషేన్‌ను బ్యాటింగ్ చేశాడు. అయితే ఈ రూల్‌ను మిస్ యూస్ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. తలకు చిన్న గాయం అయినా కంకషన్ సబ్‌స్టిట్యూట్ తీసుకుంటున్నారు. లైక్ ఫర్ లైక్ రిప్లేస్‌మెంట్ ఆటగాళ్ల విషయంలో జట్లు తెలివిగా వ్యవహరిస్తున్నాయి. దాంతో ఈ రూల్‌పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# జో రూట్ సరికొత్త చరిత్ర



జో రూట్ శుక్రవారం నాల్గో టెస్ట్ మూడవ రోజున, భారత్‌పై 150 పరుగులు సాధించాడు. దీంతో కొత్త చరిత్ర సృష్టించాడు. రూట్ ఈ సమయంలో అనేక రికార్డులను బద్దలు కొట్టాడు. అతను ఇప్పుడు టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. అదే సమయంలో, అతను భారతదేశానికి వ్యతిరేకంగా అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా కూడా నిలిచాడు. రూట్ ఇంకా టెస్ట్ క్రికెట్‌లో మరిన్ని రికార్డులను బద్దలు కొడతాడు. కానీ భారత దిగ్గజం విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌లో ఒక రికార్డును కలిగి ఉన్నాడు, రూట్ ఎప్పటికీ బద్దలు కొట్టలేడు.రూట్ టెస్ట్ క్రికెట్‌లో బ్యాట్స్‌మెన్‌గా కోహ్లీ కంటే చాలా ముందుకు వెళ్ళాడు. కానీ అతను కెప్టెన్సీలో కోహ్లీ కంటే చాలా వెనుకబడి ఉన్నాడు. కెప్టెన్‌గా కోహ్లీ రూట్ కంటే ఎక్కువ మ్యాచ్‌లు గెలిచాడు. అదే సమయంలో, కెప్టెన్‌గా బ్యాటింగ్‌లో కూడా కోహ్లీ, రూట్ కంటే ముందున్నాడు. రూట్ ఎప్పటికీ బద్దలు కొట్టలేని ఒకే ఒక్క రికార్డు ఇదే. ఎందుకంటే రూట్ ఇప్పుడు ఇంగ్లాండ్ కెప్టెన్సీని వదిలేశాడు. అదే సమయంలో కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు.కోహ్లీ 68 టెస్ట్ మ్యాచ్‌లలో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు, ఇందులో టీమ్ ఇండియా 40 సార్లు విజయం సాధించింది. కేవలం 17 మ్యాచ్‌లలో మాత్రమే అతను ఓడిపోయాడు, అయితే 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. ఈ సమయంలో కోహ్లీ విజయ శాతం దాదాపు 59గా ఉంది.కెప్టెన్‌గా కోహ్లీ బ్యాటింగ్‌లో కూడా అద్భుత ప్రదర్శన కనబరిచాడు. కోహ్లీ కెప్టెన్‌గా టెస్ట్ మ్యాచ్‌లలో దాదాపు 55 సగటుతో 5864 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను 20 సెంచరీలు , 7 డబుల్ సెంచరీలు సాధించాడు.రూట్ 64 మ్యాచ్‌లలో ఇంగ్లాండ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ సమయంలో అతను కెప్టెన్‌గా 27 మ్యాచ్‌లు గెలిచాడు. అతను 26 మ్యాచ్‌లలో ఓడిపోయాడు. అయితే 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. రూట్ కెప్టెన్‌గా దాదాపు 43 శాతం విజయాలను సాధించాడు.కెప్టెన్‌గా రూట్ దాదాపు 47 సగటుతో 5295 పరుగులు చేశాడు. అతను 26 అర్ధ సెంచరీలు, 14 సెంచరీలు సాధించాడు. రూట్ కెప్టెన్‌గా బ్యాటింగ్‌లో కూడా కోహ్లీ కంటే వెనుకబడి ఉన్నాడు.మాజీ కెప్టెన్ జో రూట్ మాస్టర్ క్లాస్ మూడో రోజు హైలైట్, అతను అవుట్ అయ్యే ముందు అద్భుతమైన 150 పరుగులు చేశాడు.రూట్ ఇన్నింగ్స్ ఇంగ్లాండ్‌ను భారత స్కోరును దాటడానికి దోహదపడ్డాయి, అంతేకాకుండా అతను అనేక దీర్ఘకాల రికార్డులను కూడా బద్దలు కొట్టాడు. అతను 12,000 టెస్ట్ పరుగులు సాధించిన అత్యంత వేగవంతమైన ఇంగ్లీష్ బ్యాట్స్‌మన్ అయ్యాడు, టెస్ట్‌లలో అత్యధికంగా 150ం స్కోర్‌లకు అలిస్టర్ కుక్ రికార్డును కూడా అధిగమించాడు.ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరుగుతున్న %×చీణ జం జుచీ+% 4వ టెస్ట్ మ్యాచ్‌లో 3వ రోజు ఇంగ్లాండ్ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది., ఎందుకంటే భారతదేశం తొలి ఇన్నింగ్స్‌లో 358 పరుగులకు ఆధిక్యంలో ఉండగా, ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ 544/7 పరుగులు చేసింది. కెప్టెన్ బెన్ స్టోక్స్ 77 పరుగులతో అజేయంగా, లియామ్ డాసన్ 21 పరుగులతో అజేయంగా ఉన్నారు. 4వ రోజు ఆట ముగిసే సమయానికి ఆతిథ్య జట్టు 186 పరుగుల ఆధిక్యంలో ఉంది.2021 తర్వాత తొలిసారిగా, భారతదేశం ఒక టెస్ట్ ఇన్నింగ్స్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేయడానికి అనుమతించింది. భారత పేస్ విభాగం ప్రభావాన్ని చూపడంలో విఫలమైంది. జస్ప్రీత్ బుమ్రా ఒక్క వికెట్ మాత్రమే తీయగలిగాడు, అరంగేట్రం చేసిన అన్షుల్ ఒక వికెట్ మాత్రమే పడగొట్టాడు. మహమ్మద్ సిరాజ్ అలసిపోయినట్లు కనిపించి ఒక వికెట్‌తో తన వంతు పాత్ర పోషించాడు. రవీంద్ర జడేజా , వాషింగ్టన్ సుందర్ స్పిన్ ద్వయం చెరో రెండు వికెట్లు పడగొట్టింది.

# టెస్ట్ క్రికెట్ నుంచి జస్ప్రీత్ బుమ్రా రిటైర్డ్ అవుతారు మహ్మాద్ కైఫ్ వీడియో సంచలనం!



ఇండియా, ఇంగ్లాండ్ జట్ల మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్ మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా బౌలింగ్ అంతగా ప్రభావం చూపలేదు. దీంతో మూడో రోజు ఇంగ్లాండ్ బ్యాటర్లు భారీగా పరుగులు సాధించారు. టీమిండియాకు చెందిన ఇద్దరు కీలక బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ వికెట్ల కోసం చాలా కష్టపడ్డారు. ఈ మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ అత్యంత ఆశ్చర్యం కలిగించింది.మూడో రోజు జస్ప్రీత్ బుమ్రా తన పాత ఫామ్‌లో అస్సలు కనిపించలేదు. బుమ్రా వేగం కూడా 125 నుంచి 130 కేఎంపీహెచ్ మధ్యనే ఉంది. ఇది సాధారణంగా ఎప్పుడూ కనిపించదు. టీమిండియా బుమ్రా నుంచి ఎక్కువ వికెట్లు ఆశిస్తున్నప్పటికీ.. ఈ స్టార్ బౌలర్ ఈ మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్‌లో ఇప్పటివరకు కేవలం ఒక వికెట్ మాత్రమే తీయగలిగాడు. ఇప్పుడు జస్ప్రీత్ బుమ్రా గురించి మాజీ క్రికెట్ మహ్మద్ కైఫ్ వీడియో ఒకటి వెలుగులోకి వచ్చింది. ఆ వీడియోలో కైఫ్ బుమ్రా రిటైర్మెంట్ గురించి మాట్లాడారు.మూడో రోజు జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను చూసి మహ్మద్ కైఫ్ కూడా ఆశ్చర్యపోయాడు. దీని తర్వాత మహ్మద్ కైఫ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను షేర్ చేశాడు. ఈ వీడియోలో కైఫ్ ఇలా అన్నాడు. "జస్ప్రీత్ బుమ్రా భవిష్యత్తులో టెస్టు క్రికెట్ ఆడే అవకాశం లేదని నేను భావిస్తున్నాను. అతను తన శరీరంతో చాలా ఇబ్బందులు పడుతున్నాడు. టెస్టు క్రికెట్ నుండి రిటైర్ అయ్యే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌లో అతని వేగం స్పష్టంగా కనిపించలేదు. అతను చాలా నిజాయితీ గల వ్యక్తి. తాను 100 శాతం ఇవ్వలేకపోతున్నానని, వికెట్లు తీయలేకపోతున్నానని అతనికి అనిపిస్తే, అతను స్వయంగా నిరాకరించవచ్చని నేను అనుకుంటున్నాను. వికెట్లు వచ్చినా రాకపోయినా, అతని వేగం 125-130 %ఎజూష్ట్ర% మాత్రమే ఉంది. అతను తీసిన ఒకే ఒక్క వికెట్ కూడా కీపర్ ముందు డైవ్ చేసి పట్టిన క్యాచ్ ద్వారా లభించింది. ఫిట్‌గా ఉన్న బుమ్రా వేగం ఇంత తక్కువగా ఉండదు. అతని బంతి చాలా వేగంగా వెళుతుంది." అని మహ్మద్ కైఫ్ పేర్కొన్నారు.ఇంగ్లాండ్ సిరీస్‌కు ముందు జస్ప్రీత్ బుమ్రా గురించి చాలా చర్చ జరిగింది. ఈ ఆటగాడు బాగా రాణిస్తే టీమిండియా సిరీస్‌ను గెలుస్తుందని, అయితే జస్ప్రీత్ బుమ్రా ప్రభావవంతంగా లేకపోతే గెలవడం కష్టమని భావించారు. బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేసినప్పుడు, ఇతర బౌలర్ల మద్దతు లభించకపోవడం తరచుగా కనిపిస్తుంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో కూడా ఇలాంటిదే జరిగింది. మాంచెస్టర్ టెస్టులో బుమ్రా బౌలింగ్‌లో అంతగా పదును కనిపించలేదు. నాలుగో టెస్టులో ఇప్పటివరకు బుమ్రా 28 ఓవర్లు వేసి 95 పరుగులు ఖర్చు చేసి కేవలం ఒక వికెట్ మాత్రమే తీయగలిగాడు.

# కింగ్‌డమ్ సెన్సార్ పూర్తి

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కింగ్‌డమ్'. మిస్టర్ బచ్చన్ ఫేమ్ భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తోంది. సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసాయి. వరుస పరాజయాల తర్వాత విజయ్ దేవరకొండ నుండి ఒక హిట్ సినిమా రాబోతుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. ఈ నెల 31న వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో అడుగుపెడుతోంది కింగ్‌డమ్. ఈ నేపథ్యంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది కింగ్‌డమ్. రొటీన్ రెగ్యులర్ కథ కాకుండా ఒక డిఫ్రెంట్ కథతో వస్తున్న కింగ్‌డమ్ టీమ్ ను సినిమా వీక్షించిన సెన్సార్ సభ్యులు అభినందిచారు. ముఖ్యంగా హీరో విజయ్ దేవరకొండ నటన పట్ల సెన్సార్ సభ్యుల సూపర్బ్ రెస్పాన్స్ వచ్చిందట. అయితే సినిమాలో కాస్త వైలెన్స్ ఎక్కువగా ఉందని, అలాగే లిప్ లాక్స్ వంటివి ఉండడంతో సెన్సార్ టీమ్ నుండి యూఎ సర్టిఫికెట్ ను జారీ చేసారు. అలాగే కొన్ని డబుల్ మీనింగ్ డైలాగ్స్ ను మ్యూట్ చేశారట. మరోవైపు కింగ్‌డమ్ -ట్రైలర్ మరికొన్ని కొన్ని గంటల్లో రిలీజ్ కాబోతుంది. -ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను తిరుపతిలో గ్రాండ్ గా నిర్వహించబోతున్నారు.




# ముంబై థియేటర్ వద్ద అనూహ్య ఘటన

## నటుడు,నిర్మాత మాన్‌సింగ్‌పై నటి రుచి గుజ్జర్ చెప్పుతో దాడి

ముంబైలోని ఓ థియేటర్ వద్ద నటి రుచి గుజ్జర్.. బాలీవుడ్ యాక్టర్, ప్రొడ్యూసర్ మాన్ సింగ్‌ను చెప్పుతో కొట్టడం ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. బాలీవుడ్ యాక్టర్, నిర్మాత, దర్శకుడు మాన్ సింగ్ తాజాగా తెరకెక్కించిన చిత్రం 'సో లాంగ్ వ్యాలీ'. ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా జూలై 25న ముంబైలోని సినీపోలిస్ థియేటర్ వద్ద మాన్ సింగ్ చిత్ర యూనిట్‌తో పాటు- హాజరయ్యారు. ఇదే సమయంలో అక్కడకు వచ్చిన హీరోయిన్ రుచి గుజ్జర్ ఆయనపై చెప్పుతో దాడి చేశారు. అంతటితో ఆగకుండా, 'తనకు మాన్ సింగ్ ఇవ్వాల్సిన డబ్బులు ఇప్పటికీ ఇవ్వలేదని' బహిరంగంగా ఆరోపించారు.రుచి గుజ్జర్ మాట్లాడుతూ.. మాన్ సింగ్ నాకు రూ.25 లక్షలు ఇవ్వాలి. చాలా రోజులుగా అడుగుతున్నా, నిర్లక్ష్యం చేస్తున్నారు. చివరికి ఇలా బహిరంగంగా ఎదుర్కొనాల్సి వచ్చింది అని చెప్పారు. చిత్ర నిర్మాతలు గాడిదలపై కూర్చుని ఉన్నట్లు- చిత్రీకరించిన కొన్ని ప్లకార్డులను ఆమె ప్రదర్శించి కాస్త హడావిడి చేసింది. ప్రస్తుతం. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అయితే గతంలో మ్యూజిక్ ఆల్బమ్‌లకు సంబంధించి తనకు రావాల్సిన రెమ్యునరేషన్ కోసం ఆమె ఇలా హడావిడి చేసినట్లు- తెలుస్తోంది. మాన్ సింగ్ పై దాడి చేసే సమయంలో నిర్మాత కరణ్ ఆయనకు మద్దతుగా నిలిచారు. అక్కడే ఉన్న మూవీ టీం సభ్యులు రుచిని అడ్డగించి అక్కడి నుంచి తీసుకెళ్లారు. రుచి గుజ్జర్ ప్రముఖ మోడల్, యాక్ట్రెస్. మ్యూజిక్ వీడియోలు, వెబ్ కంటెంట్ ద్వారా బాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు. 2023లో మిస్ హర్యానా -టైటిల్ గెలుచుకున్నారు. ఈ ఏడాది కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రధాని మోదీ ఫోటోతో కూడిన నెక్లెస్ ధరించి అంతర్జాతీయంగా వార్తల్లో నిలిచారు. ఇప్పుడు నిర్మాతపై చెప్పుతో దాడి చేసి మళ్లీ వివాదాల్లోకి వచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ఇప్పటికే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. యాక్టర్స్, క్రిటిక్స్, ప్రేక్షకులు ఈ ఘటనపై విభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రుచి చేసిన పనిని కొంతమంది సపోర్ట్ చేస్తున్నా, మరికొంతమంది ఈ విధానాన్ని తప్పుబడుతున్నారు.



# ఖైదీ-2 తరవాత తలైవాతో మరో మూవీ

## లోకేశ్ కనగరాజ్ మరో ప్రాజెక్ట్‌కు సిద్ధం

తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో అగ్ర నటులైన నాగార్జున, ఆమిర్ ఖాన్, సత్యరాజ్, ఉపేంద్ర, షౌబిన్ షబీర్, శృతి హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న లోకేష్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌ల గురించి స్పందించాడు.
కూలీ' చిత్రాన్ని చూసిన తర్వాత రజనీకాంత్ సార్ తనతో కలిసి మరో సినిమా చేయాలని కోరారని లోకేష్ కనగరాజ్ తెలిపారు. అయితే, ఈ కొత్త ప్రాజెక్ట్ 'కూలీ 2' కాదని లోకేష్ స్పష్టం చేశారు. 'కూలీ సినిమాకు సరైన ప్రారంభం మరియు ముగింపు ఉన్నాయి కాబట్టి, అది 'కూలీ 2' అయ్యే అవకాశం లేదు' అని ఆయన పేర్కొన్నారు. దీనిబట్టి, రజనీకాంత్, లోకేష్ కాంబినేషన్‌లో రాబోయే తదుపరి చిత్రం పూర్తిగా కొత్త కథాంశంతో ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్ ఖైదీ 2 తర్వాత ఉంటుందని లోకేష్ వెల్లడించాడు.



# గర్ల్‌ఫ్రెండ్‌తో గడపాలన్నదే కోరిక

కింగ్డమ్ విడుదల నేపథ్యంలో విజయ్ దేవరకొండ బిజీగా ఉన్నారు. తన గర్ల్‌ఫ్రెండ్ కోసం ఎక్కువ సమయం కేటాయించాలనుందన్నారు. మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్న విజయ్ తన ఆశలన్నీ 'కింగ్డమ్' పైనే పెట్టు-కున్నారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో వరుస ప్రచారాల్లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. మానవ సంబంధాలు ప్రపంచంలో అన్నిటికంటే ముఖ్యమైనవి. గత రెండేళ్లలోనే నాకు వీటి విలువ తెలిసొచ్చింది. గత రెండు, మూడేళ్లుగా నేను జీవించిన విధానం నాకే నచ్చలేదు. కుటుంబంతో కలిసి సమయాన్ని గడపలేదు. అమ్మానాన్న, స్నేహితులు, గర్ల్‌ఫ్రెండ్ ఎవరికీ సమయాన్ని కేటాయించలేదు. ఈ విషయాన్ని నాకు నేనే ఒకరోజు గ్రహించాను. అప్పటినుంచి నా పద్ధతి మార్చుకున్నాను. ఇప్పుడు నా వాళ్ల కోసం సమయాన్ని వెచ్చిస్తున్నాను. వాళ్లందరితో కలిసి విలువైన -టైమ్‌ను ఆస్వాదిస్తున్నాను' అని తెలిపారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్ అవుతుండగా విజయ్ చెప్పిన గర్ల్‌ఫ్రెండ్ ఎవరంటూ మరోసారి చర్చ మొదలైంది. ఇక స్టార్ హీరోయిన్ రష్మిక, విజయ్ రిలేషన్‌లో ఉన్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఇదే ఇంటర్వ్యూలో విజయ్ దేవరకొండ తన డ్రెస్సింగ్ స్టైల్ గురించి ప్రస్తావించారు. తనకు సౌకర్యంగా ఉండే దుస్తులు వేసుకుంటానని అన్నారు.
ఎలాంటి డ్రెస్ వేసుకున్నా దాన్ని ఎంజాయ్ చేస్తానని చెప్పారు. ఇక 'కింగ్డమ్' జులై 31న ప్రేక్షకుల ముందుకురానుంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. సత్యదేవ్ కీలక పాత్ర పోషించారు. జులై 28న దీని ప్రీరిలీజ్ ఈవెంట్ జరగనుంది.



# ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్ పనులు

## ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్

గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి కాంపౌండ్ నుంచి వస్తోన్న ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్-ఎస్ఎంబీ 29 . మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఈమూవీ షూటింగ్ దశలో ఉంది. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. జక్కన్న ఇంట్లో ఎంఎం కీరవాణి మూవీ ఆడియో ఆల్బమ్ కంపోజింగ్ మొదలుపెట్టాడట. ప్రస్తుతం రాజమౌళి ఫామ్‌హౌస్‌లో ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్ పనులు కొనసాగుతున్నాయని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్ చల్ చేస్తోంది. అంతేకాదు మ్యూజిక్ ఆల్బమ్ మేకింగ్‌లో జక్కన్న కూడా భాగం కాబోతున్నాడని టాక్. మరోవైపు సుమారు 100 మంది స్టంట్‌మెన్లు భారీ యాక్షన్ సీక్వెన్స్ కోసం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో రిహార్సల్స్ సెషన్‌లో పాల్గొంటు-న్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ థ్రిల్లింగ్ సీక్వెన్స్‌ను టాంజానియాలో సాగే మేజర్ షెడ్యూల్‌లో షూట్ చేసేందుకు జక్కన్న టీ-ం రెడీగా ఉన్నట్టు- ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. మొత్తానికి జక్కన్న టీ-ం క్రేజీ అప్‌డేట్‌తో మహేశ్ బాబు ఫాలోవర్లు, అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. మహేశ్‌బాబు ఈ సినిమా కోసం ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ -టె-యిల్ లుక్‌లోకి మారిపోయి అందరిలో జోష్ నింపుతున్నాడు. యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్టు తెలుస్తోండగా.. జక్కన్న టీం నుంచి క్లారిటీ- రావాల్సి ఉంది.



# పవన్ సార్ నన్ను నమ్మారు

## నటి శృతి హాసన్

## ఆసక్తికర కామెంట్స్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది శృతి హాసన్. అనతి కాలంలోనే భాషతో సంబంధం లేకుండా దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. ప్రజంట్ తెలుగు, తమిళ, హింది, ఇంగ్లీష్ ఇండస్ట్రీల్రలో తనదైనా మార్క్ క్రియేట్ చేసుకుంటుంది. అయితే ఇండస్ట్రీ ఏదైనప్పటికి నటీ-మణుల తొలి సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోతే, వారిపై తక్షణమే విమర్శలు మొదలవుతాయి. 'ఐరన్ లెగ్' అనే అనుచితమైన లేబుల్ వేసి, సినిమా ఫలితం వారిపై మోపడం సాధారణమైంది. కానీ హీరోల విషయంలో మాత్రం దాని గురించి అంతగా పట్టించుకోరు. నటీ-మణుల పట్ల ఈ వివక్షత శ్రుతి హాసన్ కూడా కెరీర్ ప్రారంభంలోనే ఎదుర్కొందట.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి, తన బిగినింగ్ జర్నీ గురించి మాట్లాడుతూ.. గత ఫలితాల్ని పక్కనపెట్టి, నాపై నమ్మకంతో 'గబ్బర్ సింగ్'లో అవకాశం ఇచ్చిన పవన్ కళ్యాణ్ గారికి, హరీష్ శంకర్ గారికి కృతజ్ఞతలు. నన్ను వారు నమ్మి మంచి అవకాశం ఇచ్చారు. అదృష్టవంతురాలు లేదా దురదృష్టవంతురాలు అని పిలవడం నాకు ఇష్టం ఉండదు. నేను నా పనిని ప్రేమిస్తున్నాను. నటన పట్ల నా అభిరుచి నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది. బాక్సాఫీస్ వద్ద '3' మూవీ పెద్దగా ఆడకపోయినా, 'కొలవెరి డి' పాట మాత్రం ఘన విజయాన్ని సాధించింది. నేటి ఓటీటీ, పాన్ ఇండియా టెండ్‌లో ఆ సినిమా విడుదలై ఉంటే, అది పెద్ద హిట్ అయ్యేదని నమ్ముతున్నాను' అని అన్నారు. అలాగే శ్రుతి హాసన్ రజనీకాంత్ హీరోగా నటిస్తున్న 'కూలీ' సినిమాలో ప్రీతి అనే పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే ఇందులో భాగంగా ఈ మూవీ గురించి కూడా మాట్లాడుతూ.. 'ఒక మ్యూజిక్ వీడియో పనిలో ఉన్నప్పుడు, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కథ చెప్పగా, వెంటనే స్కిప్ట్ నచ్చి ఒప్పుకున్నాను. ఈ సినిమాలో సీనియర్ నటు-డు సత్యరాజ్ కుమార్తెగా నటిస్తున్నాను. ఇది నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన పాత్ర' అని చెప్పారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685